ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

ఆకట్టుకున్న అయోధ్య దీపోత్సవం

సంపుటి:02 సంచిక:74 గురువారం అక్టోబర్ 31, 2024 పేజీలు :10 వెల:రూ 5/-

published from Ananthapuramu, Kadapa, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana

దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు

దీపావళి కానుకగా అమల్లోకి సూపర్ సిక్స్ ఉచిత సిలిండర్ల పథకం

-మొదటి విడతకు అయ్యే ఖర్చు రూ.894 కోట్ల మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు అందజేసిన సిఎం చంద్రబాబు

-నిన్నటి నుంచి అమల్లోకి దీపం -2 పథకం

-1వ తేదీన శ్రీకాకుళంలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :- సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. దీపం-2 పథకానికి రాష్ట్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన యేడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు. బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ లో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వం పెట్రోలియం సంస్థలకు చెక్కు అందజేసింది. రూ.2,684 కోట్ల మంజూరుకు అంగీకారం తెలుపుతూ....మొదటి సిలిండర్ కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. యేడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్నిలబ్ధిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది.

మిగతా 2లో

ఈ ఆనంద దీపావళి.. రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగులు నింపాలి

తెలుగు ప్రజలకు సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :- చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి పర్వదినాన్ని జరుపుకోబోతున్న తెలుగు ప్రజలందరికీ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ ఇది అని ప్రస్తావించారు. ఒక దీపాన్ని వెలిగిం చడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారదోలినట్టుగా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ 6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకం అమలుతో ఈ దీపావళిని మరింత కాంతివంతం చేస్తున్నామని చంద్రబాబు అన్నారు.

మిగతా 2లో

జగన్ బెయిల్ రద్దు కుట్ర ఈ శతాబ్దపు పెద్ద జోక్

వైసీపీ ఆరోపణలకు వైఎస్ షర్మిల కౌంటర్

షేర్ల బదలాయింపుకు, జగన్ బెయిల్ రద్దుకు సంబంధం లేదన్న షర్మిల

ఈడీ గతంలోనూ కంపెనీల ఆస్తులను అటాచ్ చేసిందని వెల్లడి

కానీ ట్రేడింగ్, బదిలీలను మాత్రం ఆపలేదన్న షర్మిల

ప్రజాభూమిప్రతినిధి, అమరావతి :- వైఎస్ఆర్ ఆస్తుల వివాదంపై వైఎస్ షర్మిల మరోసారి స్పందించారు. జగన్ బెయిల్ రద్దు కుట్ర అంటూ వైసీపీ చెప్పడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అన్నారు. ఈడీ కంపెనీ స్థిరాస్తిని అటాచ్ చేసింది కానీ, షేర్లు కాదని తెలిపారు. షేర్ల బదలాయింపుపై ఎలాంటి ఆంక్షలు విధించలేదన్నారు. వైఎస్ జగన్ బెయిల్ రద్దుకు కుట్ర జరుగుతోందని వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. జగన్ బెయిల్ రద్దుకు కుట్ర అని వైసీపీ నేతలు చెప్పడం ఈ శతాబ్దపు అతి పెద్ద జోక్ అని వైఎస్ షర్మిల అన్నారు. ఆస్తుల వివాదంపై స్పందిస్తూ... ఈడీ అటాచ్ చేసింది రూ.32 కోట్ల విలువైన స్థిరాస్తి అని, షేర్లు కాదని తెలిపారు. కంపెనీల షేర్ల బదలాయింపుపై ఎలాంటి ఆంక్షలు, అభ్యంతరాలు విధించలేదన్నారు. షేర్లపై ఈడీ స్టేటస్‌కో విధించలేదన్నారు. గతంలో ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని, వాటిని స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్, షేర్ల బదిలీలు మాత్రం ఆపలేదని గుర్తుచేశారు. ఈడీ అటాచ్ చేసిన కారణంగా షేర్లు బదిలీ చేయకూడదనడం పెద్ద జోక్ అన్నారు. తనకు 100 శాతం వాటాలు బదలాయిస్తామని జగన్ ఎంవోయూపై సంతకాలు చేశారన్నారు. బెయిల్ రద్దవుతుందని ఎంవోయూపై సంతకం చేసినప్పుడు తెలియదా? అని షర్మిల ప్రశ్నించారు.

విజయమ్మకు రూ.42 కోట్ల షేర్లు ఎలా బదిలీ చేశారు?

2021లో క్లాసిక్ రియాలిటీ, సండూర్ పవర్, సరస్వతి షేర్లను రూ. 42 కోట్లకు విజయమ్మకు ఎలా విక్రయించారని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. అప్పుడు స్టేటస్ కో ఉల్లంఘించలేదా? అని నిలదీశారు. వైఎస్ జగన్, భారతి రెడ్డి తమ షేర్లను విజయమ్మకు గిఫ్ట్ డీడ్ గా రాశారన్నారు. షేర్ల బదిలీలకు, బెయిల్ రద్దుకు ఎలాంటి సంబధం లేదని తెలిసే అప్పుడు జగన్ అలా చేశారన్నారు.

మిగతా 2లో

భారత్‌లో డేటా విప్లవం ద్వారా ఏపీకి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

-ఐటీ సర్వ్ ఎలయెన్స్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

-ఏఐ సమర్థ వినియోగంతో పరిపాలనలో దీర్ఘకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చన్న మంత్రి

-రాజకీయాల్లో ఎత్తుపల్లాలు చూశానని వ్యాఖ్య

-తన స్థానాన్ని ప్రజలే నిర్ణయిస్తారన్న లోకేశ్

-ఆర్థికంగా స్థిరపడ్డాకే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రాజకీయాల్లోకి రావాలని సూచన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :- దైనందిన పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. లాస్ వేగాస్ లోని ఐటీ సర్వ్ అలయెన్స్ సినర్జీ సదస్సుకు విశిష్ట అతిథిగా హాజరైన లోకేశ్... ఫైర్ సైడ్ చాట్ లో పారిశ్రామికవేత్త రవి తొట్టెంపూడి అడిగిన ప్రశ్నలకు వివరణాత్మకంగా సమాధానాలిచ్చారు. 23 దేశాల నుంచి 2,300 మంది పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు.

మిగతా 2లో

టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు... పాలకమండలిలో తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు

24 మంది సభ్యులతో పాలకమండలి

ఏపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు చోటు

తెలంగాణ నుంచి నన్నూరి

నర్సిరెడ్డికి చోటు

2

జగన్‌తో ఆస్తుల వివాదం...

షర్మిలకు భద్రతను పెంచాలని డీజీపీకి కాంగ్రెస్ విజ్ఞప్తి

డీజీపీకి వినతిపత్రం ఇచ్చిన ఏపీ కాంగ్రెస్ నేతలు

షర్మిలకు 4+4 గన్‌మెన్‌లను ఇవ్వాలని విజ్ఞప్తి

తెలంగాణలోని వై కేటగిరీ సెక్యూరిటీని కొనసాగించాలని విజ్ఞప్తి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- సోదరుడు జగన్‌తో ఆస్తుల వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు భద్రతను పెంచాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నేతలు బుధవారం డీజీపీకి వినతిపత్రం ఇచ్చారు. షర్మిలకు ప్రస్తుతం ఉన్న 2+2 గన్ మెన్‌కు బదులు 4+4 గన్ మెన్‌ను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణలో షర్మిలకు వై కేటగిరీ సెక్యూరిటీని కల్పించారని, దానిని కొనసాగించాలని కూడా కాంగ్రెస్ నేతలు ఆ లేఖలో కోరారు. ఆమెకు వై కేటగిరీ భద్రతను ఆంధ్రప్రదేశ్‌లోనూ కొనసాగించాలని కోరారు. పార్టీ అధినాయకురాలిగా ఆమె చేసే ముఖ్యమైన కార్యక్రమాలకు భద్రత అవసరమని పేర్కొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలకు యల్లాప్రగడ సుబ్బారావు పేరు పెట్టండి

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :- ప్రపంచ ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త, తెలుగు తేజం దివంగత డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు పేరును ఏదైనా ప్రభుత్వ వైద్య కళాశాలకు పెట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిపాదించారు. ఈ మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడుకి వివరాలు అందించారు. ప్రపంచానికి పలు ఔషధాలు అందించిన శాస్త్రవేత్త డా. యల్లాప్రగడ సుబ్బారావు స్వస్థలం భీమవరం.. చదువుకున్నది రాజ మహేంద్రవరం కావున – కొత్తగా ఏర్పడిన ఏలూరు, రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఏదైనా ఒకదానికి ఆయన పేరు పెడితే సముచితంగా ఉంటుందని ఆయన కోరారు. ఇందుకు ముఖ్యమంత్రి స్పందించి ఈ ప్రతిపాదనను పరిశీలించాలని వైద్య ఆరోగ్య శాఖకు రాశారు. ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించి, పరిశీలించాలని సూచించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. 'తొలి టెట్రాసైక్లిన్ యాంటీ బయాటిక్ 'అరియోమైసిన్' కనుగొన్నది. డా. యల్లాప్రగడ సుబ్బారావు.. బోద వ్యాధికి సంబంధించి హెట్రజాన్, క్షయ వ్యాధి కట్టడికి ఐసోనికోటినిక్ ఆసిడ్ హైడ్రాజైడ్' రూపొందించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

చంద్రబాబును కలిసిన యోగా గురువు బాబా రామ్‌దేవ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ కలిశారు. అమరావతిలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఏపీలో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, విద్యా రంగాల్లో పెట్టుబడులపై వారి మధ్య చర్చ జరిగింది.బాబా

రామ్‌దేవ్‌తో భేటీకి సంబంధించి చంద్రబాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుతో పాటు వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, విద్యా రంగాల్లో పెట్టుబడులపై చర్చించినట్లు పేర్కొన్నారు.

భారత్‌లో డేటా విప్లవం ద్వారా ఏపీకి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి

మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... 1992లో విడుదల చేసిన ఒక జీఓ కారణంగా ఇంటర్మీడియట్ లో దివ్యాంగులు కేవలం 5 సబ్జెక్టుల్లో మాత్రమే పరీక్షలు రాసే విధానం వల్ల ఇటీవల రాష్ట్రానికి చెందిన విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. నీట్ లో ప్రతిభ కనబర్చిన దివ్యాంగులు ఈ విషయాన్ని తన దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. వెంటనే అధికార యంత్రాంగాన్ని కదిలించి ఫ్రెష్ గా జీఓ విడుదల చేయడంతో వారికి ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ లాంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు లభించాయన్నారు.

అధికారులు చొరవ చూపకపోతే వారి పరిస్థితి ఏమయ్యేది? గవర్నెన్స్ లో ఇటువంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఏఐని వినియోగించాలని భావిస్తున్నట్లు చెప్పారు. గవర్నెన్స్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అభివృద్ధిలో ఇతర దేశాలతో పోటీపడతాం..రానున్న రోజుల్లో భారత్ లో డేటా విప్లవం రాబోతోంది. డేటా సేవల రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు దేశంలోకి రాబోతున్నాయి. అందులో వంద బిలియన్ డాలర్లను ఏపీకి రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో ఇతర రాష్ట్రాలతో కాకుండా ఇతర దేశాలతో పోటీపడతామన్నారు లోకేశ్. సవాళ్లను అవకాశాలుగా తీసుకుని పనిచేయడం తమకు అలవాటైందని పేర్కొన్నారు. ఇటీవల కృష్ణానదికి గత 248 సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా వరదలు వచ్చాయని గుర్తు చేశారు. ఆ సమయంలో వ్యవసాయానికి వాడే డ్రోన్లను వరదబాధితులకు సాయం అందించేందుకు ఉపయోగించామని తెలిపారు. తమ ప్రయత్నం విజయవంతం కావడంతో డ్రోన్ల ద్వారా వివిధ రంగాల్లో సేవలు అందించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సమ్మిట్ లో 5 గిన్నిస్ రికార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రత్యేక డ్రోన్ పాలసీ తెచ్చినట్లు చెప్పారు. ఏఐ వినియోగంతో పాలనా పరమైన సమస్యలను అధిగమించడానికి త్వరలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇది అంతర్జాతీయస్థాయి నిపుణులను తయారు చేస్తుందని తెలిపారు. గత అయిదేళ్లూ ఏపీకి చీకటి యుగం అని మంత్రి లోకేశ్ అన్నారు. చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితంలో ఎన్నో క్లిష్ట పరిస్థితులను చవి చూశారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం గురించి చెప్పాలంటే ఒక చాప్టర్ సరిపోదన్నారు. గత అయిదేళ్లలో ఇదివరకెన్నడూ లేనివిధంగా ఆయన చీకటి జీవితాన్ని అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. చేయని తప్పుకు రాజమండ్రి సెంట్రల్ జైలులో 53 రోజులు జైలుశిక్ష అనుభవించారని వాపోయారు. ఇకపై కొత్త చంద్రబాబు నాయుడును ప్రజలు చూడబోతున్నారని తెలిపారు.

2014-19 మధ్య ఆయన అభివృద్ధి చేసిన రాజమండ్రి సెంట్రల్ జైలులోనే బాబు గారిని నిర్బంధించడం కలిచివేసిందన్నారు. ఆనాటి పరిస్థితులు ప్రత్యక్షంగా చూసిన తన భార్య బ్రాహ్మణి ఇటువంటి రాజకీయాలు మనకు అవసరమా అని ప్రశ్నించినట్లు తెలిపారు. అయితే ఆ సమయంలో హైదరాబాద్ లో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి 45వేల మందికి పైగా హాజరుకావడంతో ఆమె తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. బ్రాహ్మణి సహకారం వల్లే తాను రాజకీయాల్లో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 226 రోజుల యువగళం పాదయాత్రలో ఆమె పూర్తి సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. తాను తన కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకునే సరికి ప్రతిరోజూ రాత్రి 11 గంటలు అవుతుందన్నారు. రాజకీయాల్లో రాణించాలంటే వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేయక తప్పదని పేర్కొన్నారు. రాజకీయాల్లో తాత ఎన్టీఆర్ లెగసీని కొనసాగించడం తనకు గర్వంగా ఉందన్నారు.రాజకీయాల్లో ఎత్తుపల్లాలను చూశానని లోకేశ్ పేర్కొన్నారు. రాజకీయాల్లో భవిష్యత్తు కోసం ఎవరైనా సేఫ్ సీటు ఎంచుకుంటారు. కానీ, తాను మాత్రం 1985 తర్వాత ఎన్నడూ గెలవని మంగళగిరి నియోజకవర్గాన్నిఎంచుకున్నట్లు తెలిపారు. 2014లో పోటీచేసి 5,300 ఓట్ల తేడాతో ఓటమి పాలైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటూ సేవలందించానని తెలిపారు. ఫలితంగా ఇటీవల ఎన్నికల్లో తనను అక్కడి ప్రజలు 91వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారని హర్షం వ్యక్తం చేశారు.

గెలుపుఓటములతో సంబంధం లేకుండా నిత్యం జనంలో ఉండే నేతలనే ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. జాతీయస్థాయి రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తారా అన్న ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ... తన రాజకీయ భవిష్యత్తును ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. శాఖలు నిర్ణయించే సమయంలో లక్షలాది మంది భావిభారత పౌరుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న విద్యాశాఖను ఎంపిక చేసుకున్నట్లు చెప్పారు. సవాల్ గా తీసుకుని విద్యా వ్యవస్థలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టానన్నారు. ప్రస్తుత రాజకీయాలు సంక్లిష్టంగా మారాయని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాతే రాజకీయాల్లోకి రావాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ రాజకీయ విశ్వవిద్యాలయం లాంటిదని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కీలక స్థానాల్లో ఉన్న నేతల మూలాలు టీడీపీతోనే ముడిపడి ఉన్నాయన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పని చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. విశాఖపట్నాన్ని ఐటీ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. త్వరలో అక్కడ టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. పారిశ్రామీకరణ నేపథ్యంలో వ్యవసాయరంగం దెబ్బతినకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ పెట్టుబడులు, ఉత్పాదకతకు మధ్య పొంతన లేకపోవడంతో గిట్టుబాటు సమస్య ఏర్పడుతోందని తెలిపారు. రాయలసీమలో బంగారం పండే భూములున్నాయని పేర్కొన్నారు. తాను పాదయాత్ర నిర్వహించే సమయంలో మామిడి, అరటి, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలు పండించే రైతులు తనను కలిసి పలు సమస్యలను తెలియజేశారన్నారు. అంతర్జాతీయంగా గిరాకీ ఉన్న రకాలను సాగుచేయాల్సిందిగా తాను వారికి సూచించినట్లు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడం, మార్కెట్ ఇంటర్వెన్షన్ తో రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 2017లో ఐటీ సర్వ్ సదస్సుకు వచ్చానని, మళ్లీ ఇదే సదస్సుకు హాజరై మిత్రులను కలవడం ఆనందంగా ఉందని మంత్రి లోకేశ్ చెప్పారు.

దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు

మొదటిపేజీ తరువాయి

కేంద్రం ఇచ్చే రూ.25ల రాయితీ పోను మిగిలిన రూ.876లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ.2,684 కోట్లు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడనుంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ అందుకోవాలంటే...

దీపం-2 పథకంలో భాగంగా ప్రభుత్వ రాయితీ అందుకోవాలంటే లబ్దిదారులు రేషన్ కార్డు కలిగి ఉండాలి. లబ్దిదారుల పేరిట గ్యాస్ కనెక్షన్ ఉండాలి. ఆధార్ కార్డులో ఉన్న పేరుతోనే రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ ఉండాలి. ఈ మూడు వివరాలు సరిపోయిన వారికి ప్రభుత్వం గ్యాస్ రాయితీ చెల్లిస్తుంది.

ప్రత్యక్ష నగదు బదిలీ పథకంలో భాగంగా మొదటి విడతలో గ్యాస్ సిలిండర్ ఖర్చును లబ్దిదారుల ఖాతాకు డెలివరీ చేసిన 48గంటల్లో జమ చేస్తారు. ఇందుకోసం ఆధార్ డేటా బేస్ వినియోగిస్తారు. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి మొదట గ్యాస్ కంపెనీలకు లబ్దిదారుడు నగదు నేరుగా చెల్లించాల్సి ఉంటుంది. సిలిండర్ డెలివరీ అయిన తర్వాత సిలిండర్ ఖర్చును వాపసు చేస్తారు. బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన ఆధార్ పేమెంట్ వ్యవస్థ ద్వారా ఈ నగదు జమ చేస్తారు.

దీపం-2 పథకంలో గ్యాస్ సబ్సిడీని నాలుగు నెలల్లో ఎప్పుడైనా వాడుకోవచ్చు. మొదట తీసుకునే సిలిండర్‌కు మాత్రమే రాయితీ వర్తిస్తుంది. 2025 ఏప్రిల్ 1 నుంచి మొదలయ్యే రెండో విడతకు డిబిటి ఇబ్బందులు సవరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ బిల్లును వినియోగదారుడు మొదటే చెల్లించాలి.

ఈ ఆనంద దీపావళి.. రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగులు నింపాలి

మొదటిపేజీ తరువాయి

తెలుగింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని చంద్రబాబు గుర్తుచేశారు. అర్హులైన ఆడబిడ్డలు ఇప్పటికే 'దీపం 2.0' పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారని, ఇది సంతోషం కలిగించే విషయమని అన్నారు. ''మీ నుంచి వస్తున్న స్పందనతో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసే స్ఫూర్తిని పొందుతున్నాం. ఈ ఆనంద దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగు నింపాలని ఆకాంక్షిస్తున్నాను'' అని చంద్రబాబు తన సందేశం ఇచ్చారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

జగన్ బెయిల్ రద్దు కుట్ర ఈ శతాబ్దపు పెద్ద జోక్

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు షేర్ల బదిలీ చేయకూడదంటూ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్సీఎల్‌టీలో కేసు ఉంది కాబట్టి, షేర్ల గురించి మాట్లాడితే సబ్ జుడీస్ అవుతుందని, జగన్ బెయిల్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని విజయమ్మకు తెలుసన్నారు. విజయమ్మే స్వయంగా లేఖ రాశాన్నారు. ఆమె లేఖ రాయకపోతే...స్వయంగా ఖండించేవారు కదా? అన్నారు.

షేర్ల బదిలీపై ఆంక్షలే ఉంటే... 2021లో రూ.42 కోట్లకు క్లాసిక్ రియాలిటీ, సండూర్, సరస్వతి షేర్లను విజయమ్మకు ఎలా విక్రయించారు? బెయిల్ రద్దవుతుందని నాడు షేర్లు విక్రయించినప్పుడు తెలియదా? అలా అమ్మడం స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా? షేర్ల బదిలీకి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని వారికి కూడా తెలుసునన్నారు. షేర్లను విక్రయించి ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. షేర్లు బదిలీ చేస్తే జగన్ బెయిల్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని విజయమ్మకు కూడా తెలుసునన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలకు యల్లాప్రగడ సుబ్బారావు పేరు పెట్టండి

మొదటిపేజీ తరువాయి

క్యాన్సర్ కి వాడే కీమో థెరపీ ఔషధాల్లో తొలి తరం డ్రగ్ 'మెథోట్రెక్సెట్' ను మరో శాస్త్రవేత్తతో కలిసి అభివృద్ధి చేశారు. భారతీయులందరికీ గర్వ కారణమైన శాస్త్రవేత్త డాక్టర్. యల్లా ప్రగడ సుబ్బారావు అన్నారు పవన్ కళ్యాణ్.

దీపావళి శుభాకాంక్షలు చెప్పిన పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సకలజనులకు దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. క్రాకర్స్ జాగ్రత్తగా పేల్చాలని కూడా సూచనలు చేశారు. ప్రజలకు పలు సూచనలు చేస్తూ ఆయన శుభాకాంక్షలు చెప్పారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి దీపావళి... దీపాన్ని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వుకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి ప్రతీకగా భావిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి దీపావళి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు.

దీపావళి అంటే దీపాల శోభతో పాటు బాణసంచా ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అయితే జాగ్రత్తలు పాటిస్తే దీపావళి నిజంగా నయనానందకరంగా... మనస్సులో గుర్తుండిపోతుందన్నారు. కొద్దిగా అజాగ్రత్తతోనో ,... నిర్లక్ష్యంగానో టపాకాయలు పేలిస్తే అది కాళరాత్రిగా మారుతుందని హెచ్చరించారు.

ప్రతి సంవత్సరం దీపావళి పండుగ తర్వాత పలువురు బాణసంచా గాయాలతో ఆసుపత్రిపాలు కావడం మనం చూస్తూనే ఉంటామని, కాబట్టి పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనాదిగా జరుపుకుంటున్న ఈ దీపావళి అందరికీ శుభాలను కలిగించి... ఆనందం... ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

ఆకట్టుకున్న ఆయోధ్య దీపోత్సవం

గిన్నీస్ రికార్డు లక్ష్యంగా 25 లక్షల మట్టి ప్రమిదల్లో దీపాలు ఏర్పాటు

ప్రదర్శనలు నిర్వహించిన ఆరు దేశాలకు చెందిన కళాకారులు

ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇదే తొలి దీపోత్సవం

అయోధ్య:దీపావళి పండగకు ముందు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. దీపోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం ఏకంగా 25 లక్షల మట్టి ప్రమిదల్లో దీపాలను వెలిగించారు. గిన్నీస్ రికార్డు సృష్టించాలనే లక్ష్యంతో ఇంత పెద్ద సంఖ్యలో దీపాలను వెలిగించారు. దీపోత్సవం వేడుకలతో పవిత్ర అయోధ్య నగరం ఆధ్యాత్మిక, సాంప్రదాయ, సాంస్కృతిక శోభను సంతరించుకుంది. మయన్మార్, నేపాల్, థాయ్‌లాండ్, మలేషియా, కాంబోడియా, ఇండోనేషియా దేశాలకు చెందిన కళాకారులు పలు ఆకట్టుకునే ప్రదర్శనలు చేశారు. రామ్ లీలా ప్రదర్శనతో పాటు పలు ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.కాగా బుధవారం తెల్లవారుజామున ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ దీపోత్సవ హారతిని స్వీకరించారు. కళాకారులు ప్రదర్శించిన రథాన్ని కూడా ఆయన లాగారు. కాగా అయోధ్యలో రామమందిరం ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇదే తొలి దీపోత్సవం కావడంతో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు... పాలకమండలిలో తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి చైర్మన్‌గా బీఆర్ నాయుడు నియమితులయ్యారు. టీటీడీ చైర్మన్, సభ్యులను ఈరోజు సాయంత్రం టీటీడీ ప్రకటించింది. 24 మంది సభ్యులతో పాలకమండలిని ప్రకటించింది. టీటీడీలో తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు దక్కింది. ఏపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు చోటు దక్కింది.టీటీడీ బోర్డు సభ్యులు... జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే), వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి (కోవూరు ఎమ్మెల్యే), ఎంఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే), పనబాక లక్ష్మి (కేంద్ర మాజీ మంత్రి), జాస్తి పూర్ణ సాంబశివరావు, నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ), శ్రీ సదాశివరావు నన్నపనేని, కృష్ణమూర్తి (తమిళనాడు), కోటేశ్వరరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, జంగా కృష్ణమూర్తి, దర్శన్ ఆర్ఎన్ (కర్ణాటక), జస్టిస్ హెచ్ఎల్ దత్ (కర్ణాటక), శాంతారామ్, పి.రామ్మూర్తి (తమిళనాడు), జానకీ దేవి తమ్మిశెట్టి, బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలంగాణ), అనుగోలు రంగశ్రీ (తెలంగాణ), బూరగాపు ఆనందసాయి (తెలంగాణ), సుచిత్ర ఎల్ల (తెలంగాణ), నరేశ్ కుమార్ (కర్ణాటక), డా.ఆదిత్ దేశాయ్ (గుజరాత్), శ్రీసౌరభ్ హెచ్ బోరా (మహారాష్ట్ర).

ఏం చేసినా ప్రతిపక్ష నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూనే ఉన్నారని... అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో ప్రకటించని హామీలను కూడా అమలు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో కులగణన చేపట్టాలని ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వాన్ని విమర్శించడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. వెనుకబడిన కులాలపై బీఆర్ఎస్‌కు ఏమాత్రం ప్రేమ లేదని మండిపడ్డారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బలహీన వర్గాలకు చెందిన నాయకుడే ఉన్నాడని వెల్లడించారు.

బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం..!

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. బుధవారం మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్, వరంగల్ నగరంలో చాలా సేపు వర్షం కురిసింది. అకాల వర్షానికి ఏనుమాముల మార్కెట్‌లో పత్తి తడిచిపోయింది.

హైదరాబాద్, వరంగల్ లో వర్షంనైరుతి బంగాళాఖాతంలో మరియు దక్షిణ ఏపీ తీరంలో మరో ఉపరితల ఆవర్తం ఏర్పడినట్లు ఐఎండీ తెలిపింది. ఇది సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీటర్ల నుంచి 3.1 కిమీ మధ్య విస్తరించి ఉన్నట్లు తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘట్ మరియు దానిని అనుకుని ఉన్న ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని... ఇది దక్షిణ దిశగా వంగి ఉందని వివరించింది. ఇది ఇవాళ్టికి బలహీనపడుతుందని అంచనా వేసింది.ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో వాతావరణం మారిపోయింది.

బుధవారం మధ్యాహ్నం తర్వాత హైదరాబాద్, వరంగల్ నగరంతో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసింది. వరంగల్ సిటీతో పాటు రూరల్ ఏరియాలో గంటకు పైగా వర్షం దంచికొట్టింది. ఈ అకాల వర్షం దాటికి ఏనుమాముల మార్కెట్‌లో పత్తి భారీ స్థాయిలో తడిచిపోయింది. పత్తిలో తేమ శాతం ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేయదని రైతన్నలు వాపోయారు. అకాల వర్షం దాటికి తమ కష్టం నీళ్లపాలు అయ్యిందని బాధపడుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.నవంబర్ 6వ తేదీ వరకు తెలంగాణ ప్రాంతంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు లేవని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.

ఏపీలోనూ వర్షాలు:

మరోవైపు ఆంధ్రప్రదేశ్ లో చూస్తే ఇవాళ మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,ఏలూరు,కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు,తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రేపు, ఎల్లుండి కూడా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని వాతావరణశాఖ అంచనా వేసింది.

అక్టోబర్ 31 అల్లూరి, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు,నంద్యాల,అనంతపురం,శ్రీసత్యసాయి, వైఎస్ఆర్,అన్నమయ్య,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తాజా బులెటిన్ లో పేర్కొంది.

పశుగణన పోస్టర్లు విడుదల

- పశుగణన ఆధారంగా టీకాలు, మందులు సరఫరా
- ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ

ప్రజాభూమి, ముదిగుబ్బ

మండల వ్యాప్తంగా రైతులు, పశువుల కాపరులు, గొర్రెలు, కోళ్ల పెంపకం దారుల వద్దఉన్న (పశువుల) వివరాలు సమగ్రంగా తెలిస్తే మండల పశు వైద్యశాలకు వాటి కనుగుణంగా టీకాలు, మందులు ప్రభుత్వం సరఫరా చేసేందుకు అణువుగా ఉంటుందని ముదిగుబ్బ మండలపరిషత్ అధ్యక్షులు గుడ్డుమర్రి ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం ముదిగుబ్బ పశువైద్యశాలలో ఎంపీపీ ఆదినారాయణతో పాటు పశువైద్యాధికారి డా.రామేశ్వరరావులు 21వ అఖిల భారత పశుగణన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామగ్రామాన పశుగణన అధికారులు ఇంటివద్దకు వచ్చినప్పుడు రైతులు, రైతుకూలీలు, పాడిపెంపకం దారులు పోషించేవాటి పశువుల వివరాలు కచ్చితంగా తెలియజేయాలని కోరారు. గ్రామాల్లోని సచివాలయాల్లో ఉన్న పశుసంవర్ధక సహాయకుల వద్ద పశువులకు అవసరమైన చికిత్సలు తీసుకుని టీకాలు, మందులు ఉచితంగా పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ ప్రసాదు, పలుగ్రామాల సచివాలయాల్లోని పశుసంవర్ధక సహాయకులు మండల బిజెపి నాయకులు సూర్యనారాయణ, రాము, చిన్న రాములు, చంద్ర, రవినాయక్ పాల్గొన్నారు.

మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

-మాల మహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకటరావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అనంతపురంలో డిసెంబర్ 14వ తేదీన జరిగే మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు వ్యవస్థాపకులు మల్లెల వెంకటరావు పిలుపునిచ్చారు. మాలల సింహగర్జన సభను విజయవంతం చేసేందుకు మాల కులస్తులను ఏకతాటిపై తెచ్చేందుకు బుధవారం హిందూపురం విచ్చేసిన వెంకట్రావు స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ క్రీమి లేయర్ చేయాలని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే డిసెంబర్ 14న మాలల సింహగర్జన సభను నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కోటి మందికి పైగా ఉన్న మాలలు ఐకమత్యంగా లేనందు వల్లే రాజకీయంగా, ఆర్థికంగా విద్యా, ఉద్యోగ రంగాలలో తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా లో దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి అన్ని అవకాశాలు మాదిగలకే ఇస్తున్నారని మాలలను కేవలం ఓటు బ్యాంక్ గా ఉపయోగించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే బూటకపు హామీలు ఇస్తూ గెలిచాక మాలలను రాజకీయ నాయకులు, అధికారులు అణచివేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి అనంతపురంలో డిసెంబర్ 14న మాలల సింహగర్జన బహిరంగ సభను ఏర్పాటు చేశామని, వేలాదిగా మాలలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఎందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గ కమిటీని నూతనంగా ఎన్నుకున్నట్టు వెంకట్రావు తెలియజేశారు. కమిటీలో నరసప్ప, భాస్కర్, నరేష్, ముద్దు, అశోక్, నారాయణ, అశోక్, ప్రభాకర్ లను నియమించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

యోగాలో అంతర్జాతీయ స్థాయికి ఉపాధ్యాయురాలు ఎంపిక

క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ అభినందన

ప్రజాభూమి, ముదిగుబ్బ

ఇటీవల కర్ణాటకలోని శివమొగ్గలో జరిగిన సెవెంత్ నేషనల్ లెవెల్ యోగాసనాల్లో ఛాంపియన్షిప్ 2024 కి ముదిగుబ్బ నివాసి బొగ్గు ప్రభావతి ఎంపికయ్యారు. ప్రభావతి ముదిగుబ్బలోని శాంతి ఆనంద పాఠశాలలో యోగా ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడంపట్ల ముదిగుబ్బ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ నాయుడు పాఠశాలకెళ్ళి అభినందించారు. నేషనల్ లెవెల్ లో బొగ్గుప్రభావతి 41-50 వయసులో మొదటి స్థానం సాధించడంపట్ల తోటి అధ్యాపక బృందం పాఠశాల డైరెక్టర్ హెల్గశాంతి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా అండర్ 14 లో ఇదేపాఠశాలకు చెందిన విద్యార్థులు డి.మేఘన, పి.తేజస్వినిలు నాలుగు, ఐదవ స్థానాలు సాధించడంతో ఆవిద్యార్థులను మనోహర్ నాయుడు అభినందించారు. ఈకార్యక్రమంలో శాంతిఆనంద సొసైటీ అధ్యక్షులు చంద్రమోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, సరస్వతి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవంబర్ 10 వ తేదీ లోపు మొక్కలు నాటించాల్లి

100 రోజుల తగ్గకుండా పనులు కల్పించాలి ఏపీవో

ప్రజాభూమి,మడకశిర

రొళ్ల మండలం ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో ఏపీవో ఓబులప్ప ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే ఉపాధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఏపీవో మాట్లాడుతూ.. మంజూరు అయిన పండ్ల తోటల పెంపకం రైతుల పొలాల్లో నవంబర్ 10 వ తేదీ లోపు మొక్కలు నాటించాలని 100 రోజుల పనిదినాలు ఎక్కువ కుటుంబాలకు పనులు కల్పించాలని, ప్రతి పంచాయతీలోనూ 100 రోజులు పని దినాలు కల్పించాలని సూచించారు.లబ్ది దారులను గుర్తించి ఎస్టిమేషన్ వేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు లకు సాంకేతిక సహాయకులకు విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్ చే ఘన సన్మానం!

ప్రజాభూమి, హిందూపురం

ఆర్మీలో 18 సంవత్సరాల పాటు భారతదేశానికి సేవలు అందించి... జిల్లా గ్రంథాలయ శాఖలో నాలుగు ఏళ్ల క్రితం ఆ శాఖలో లైబ్రేరియన్ గా ఉద్యోగం పొంది తాడిపత్రి, గుడిబండల్లో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న కరణం కమల నాభరావు బుధవారం పదవీ విరమణ పొందారు. కమల నాభరవు సేవలను గుర్తించి అంతపురం కలెక్టర్ చే ఘనంగా సన్మానించ బడ్డారు. ఈ సన్మానం తనకెంతో గర్వకారణమని కమలనాభ రావు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలి

- షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలను నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. మెప్మా శాఖ పరిధిలో బ్యాంకు లింకేజీకి సంబంధించి ఎస్సీ, ఎస్టీలకు మరింత లబ్ధి చేకూర్చాలని, పీఎం స్వానిధి కింద మరింత దృష్టి సారించి రుణాల మంజూరులో లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఎవరు బడి బయట ఉండకుండా బడిలో ఉండేలా చూడాలన్నారు. బలహీన వర్గాలకు సహాయం చేయాలని, ఉద్యాన శాఖ కింద పథకాల లబ్ధి చేకూరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి 100 శాతం అందించాలని, వచ్చే మార్చి 31వ తేదీ నాటికి పూర్తి లక్ష్యాన్ని చేరుకోవాలని, ప్రతి రెండు నెలలకు కూడా పథకాల అమలు పురోగతిలో ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన లబ్ధి తప్పనిసరిగా అందించాలన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం రెగ్యులర్, కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలను చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఆయా శాఖలలో స్పష్టంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎస్టీ కార్పొరేషన్ ఈడి, జిల్లా సిరికల్చర్ అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పట్టు పరిశ్రమ షెడ్ల నిర్మాణ లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. బ్యాక్ యార్డ్ పౌల్ట్రీకి సంబంధించి డిఆర్డిఏ పిడి, ఎస్టీ కార్పొరేషన్ శాఖల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి కేటాయించిన లక్ష్యాన్ని వచ్చే డిసెంబర్ నాటికి పూర్తిస్థాయిలో చేరుకోవాలన్నారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు స్వయం సహాయక సంఘాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని, రుణాలు మంజూరు చేసి లక్ష్యాలను చేరుకునేందుకు వేగంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా పరిషత్ నుంచి ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు రావాల్సిన నిధులు అందించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు, పాఠశాలలు, హాస్టల్ లలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ హాబిటేషన్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిసి రోడ్లు, బీటీ రోడ్లు, ఇళ్ల నిర్మాణం, కుళాయిల ఏర్పాటు, అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

పన్నెండ్ల పంపిణీ సజావుగా చేపట్టాలి

నవంబర్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీ సజావుగా చేపట్టాలని, పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా టాప్ త్రీ లో ఉండాలన్నారు. పెన్షన్ల పంపిణీపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్డిఏ పిడిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎఫ్పి షాపులను పరిశీలన చేయాలని డిఎస్ఓకు సూచించారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, డిపిఓ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, హౌసింగ్ పిడి శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీం భాష, ఫిషరీస్ డిడి శ్రీనివాస్ నాయక్, డిసిఓ అరుణకుమారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిఈఓ ప్రసాద్ బాబు, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, సంబంధిత శాఖల అధికారులు,మెంబర్లు, పాల్గొన్నారు.

ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం మన భాధ్యత

నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం మన బాధ్యత అని నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ అన్నారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు మరియు ఇతర కేసుల నమోదు, చేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, సిడీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. పోలీసు విధులకు సంబంధించి వివిధ అంశాల పైన ఆదేశాలు, సూచనలు, దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ యస్.పి. డి.వి.రమణమూర్తి, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మరూరులో "ప్రదర్శన క్షేత్ర దినోత్సవం"

మిశ్రమ ఆహార పంటల సాగు-ఉపయోగాలు, ప్రకృతి పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయంపై రైతుల్లో అవగాహన

ప్రజాభూమి, అనంతపురము

జిల్లాలోని మరో ఊరు గ్రామంలో ఏ ఎఫ్ ఎకాలజీ సంస్థ (అనంతపురము) ఆధ్వర్యంలో ప్రదర్శన క్షేత్ర దినోత్సవం(ఫీల్డ్ డే) ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం పైన రైతులతో చర్చించారు. బుధవారం గ్రామంలోని మహిళా రైతు శ్రీదేవి (సన్ ఆఫ్ చిన్న కదిరయ్యకి చెందిన కంది పొలంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 120 మంది రైతులు పాల్గొన్నారు. ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ నుంచి వీరభద్ర రెడ్డి (సబ్జెక్టు మేటర్ స్పెషలిస్ట్), మండల సిబ్బంది, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వీరభద్రారెడ్డి ప్రదర్శన క్షేత్రస్థాయి దినోత్సవం ముఖ్య ఉద్దేశం గురించి రైతులతో చర్చించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, మిశ్రమ ఆహార పంటలు సాగు చేయడం వల్ల ఉపయోగాలు, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలనే విషయాలు, జీవ వైవిధ్యం తదితర అంశాలను రైతులతో చర్చించారు. పంటల సాగులో పురుగులు, తెగులు, కషాయాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.

అలాగే ఏక పంట కాకుండా బహు పంటలు వేసుకుంటే లాభాలు, సీడ్ బ్యాంక్ గురించి తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు కూడా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ముఖ్యంగా మహిళా రైతు శ్రీదేవి మాట్లాడుతూ, వర్షాధారంగా వేసిన నా కంది పంట పూర్తిగా ప్రకృతి వ్యవసాయంతో పండించినదని, కంది పంట కూడా ఒక ఎకరాలో ఒక క్వింటా రావచ్చని అంచనా వేశారు. కూరగాయల వలన ఇంటికి సరిపడా వాటిని తినడం జరుగుతున్నదన్నారు. బార్డర్ (పొలం సరిహద్దు)లో సద్ద, జొన్న బార్డర్ క్రాప్ట్ గా వేసుకోవాలని సూచించారు. ఆర్ వై ఎస్ ఎస్ నుంచి లీడర్ భూపాల్ రెడ్డి ప్రకృతి వ్యవసాయం కనీసం అర్ధ ఎకరాలలో చేయాలని తెలిపారు.

ఎస్సైలుగా పదోన్నతి ఇవ్వడంపై జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ హర్షం

ప్రజాభూమి, అనంతపురము

ఏఎస్సై స్థాయి నుంచి 11 మందికి ఎస్సైలుగా పదోన్నతి కల్పించడం పట్ల జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. బుధవారం సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, సూర్యకుమార్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, శివ ప్రసాద్ , లక్ష్మినారాయణ, ఆనంద్, తేజ్ పాల్ , సరోజ, తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఏఎస్ఐ లకు ఎస్సైలుగా పదోన్నతి కల్పించిన కర్నూలు, అనంతపురం రేంజ్ డి.ఐ.జి లు కోయ ప్రవీణ్, డాక్టర్ షిమోసి, ప్రత్యేక చొరవ చూపిన ఉమ్మడి జిల్లాల ఎస్పీలు పి.జగదీష్, వి.రత్న, ఉమ్మడి జిల్లాల అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఆర్ల శ్రీనివాసులకు సహకరించిన కర్నూలు, అనంతపురం రేంజ్ కార్యాలయాల మేనేజర్లు, ఉమ్మడి అనంతపురం జిల్లాల డిపిఓ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పోలీసు ఉన్నతాధికారులు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఈ పదోన్నతులు కల్పించడం వల్ల వీరితో పాటు మరో 11 మంది హెడ్ కానిస్టేబుళ్లకి ఏఎస్సైలుగాను... ఇంకో 11 మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతికి అవకాశం కల్పించినట్లయిందని పో.అ.సం ప్రతినిధులు వెల్లడించారు. నూతన ఏ.ఆర్. అదనపు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు అనంతపురం ఏ.ఆర్. అదనపు ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఇలియాజ్ బాషాను జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, నాగరాజు, మసూద్ లు బుధవారం ఆయన ఛేంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించారు

నీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై జిల్లా రెవెన్యూ అధికారి జి వెంకట్రావు సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ఈ నెల 21న నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గోదావరి, ఏలేరు, పుష్కర, పంప, సుబ్బారెడ్డి సాగర్, తాండవ, మైనర్ ఇరిగేషన్ చెరువుల ఆయకట్టు కింద నీటి సంఘాలకు నవంబర్ 20 నుంచి 22 వరకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఇందుకు సంబంధించి ప్రాదేశిక నియోజకవర్గం వారీగా అడంగల్ అనుసరించి రైతులు వివరాలు సిద్ధం చేయాలన్నారు. ఈ ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో తహసీల్దార్లను సమన్వయం చేసుకుంటూ రైతులు ఓటర్ల జాబితా రూపకల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డీఆర్వో తెలిపారు. ప్రాముఖ్యంగా ఈ నెల 31న గ్రామంలో ఉన్న సర్వే నెంబరలను అనుసరించి ప్రాదేశిక నియోజకవర్గం వారీగా ఫారం-ఏ ప్రచురించడం జరుగుతుందన్నారు. తుది జాబితా నవంబర్ 03న ప్రచురించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అధికారులు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో కాకినాడ, పెద్దాపురం ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డీఈలు ఎం.రవి, ఆర్ పోచారావు, పుష్కర కెనాల్ ఈఈ రాజేశ్వరరావు, శ్రీనివాసు ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఏలూరు జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు



ఏలూరు జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు మరియు మీడియా మిత్రులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి పర్వదినం సిరుల తల్లి లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ప్రతి ఇంటిపై కురిసి, ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. రైతులు, యువత, మహిళలకు కూటమి ప్రభుత్వంలో కొత్త అవకాశాలు కల్పిస్తూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎల్లప్పుడు తన అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ దీపావళి కానుకగా దీపం పథకం ద్వారా అక్కాచెల్లెమ్మలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లులను ఉచితంగా అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల జీవితాల్లో నూతన వెలుగులు నింపారని తెలిపారు. ఈ దీపావళి పండుగ కష్టాల చీకట్లు తొలగిపోయి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, యువత బాణసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యువతకు సూచించారు.

జాతీయ ఐక్యత దినోత్సవం పరిష్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం

దేశ నాయకుల ప్రతిభాను గుర్తుకు తేవడం ముఖ్య లక్ష్యం

స్కాట్స్ మేనేజర్- నాగేశ్వరరావు

ప్రజా భూమి, కామవరపుకోట

విద్యార్థిని విద్యార్థులలో దాగివున్న నైపుణ్యతను తీసుకురావడం కోసమే ఆకులు పైన చిత్రీకరణ అని స్కాట్స్ జిల్లా మేనేజర్ బిరుదు గడ్డ నాగేశ్వరావు అన్నారు.ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలరావికంపాడు లో 10 వ తరగతి చదువుచున్న స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థిని యర్రావుల శ్రావణి రావి ఆకుపై స్కాట్ మాస్టర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు శిక్షణలోసర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రాన్ని చిత్రించి ఘన నివాళి అర్పించడం జరిగింది.ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ లేదా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకుంటారు.జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్ అని కూడా పిలుస్తారు, ప్రతి సంవత్సరం అక్టోబర్ 31 న జరుపుకుంటారు. స్వతంత్ర భారతదేశానికి మొదటి హోంమంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జరుపుకోవడానికి ఈ రోజు అంకితం చేయబడింది. 550 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలను ఏకం చేయడంలో తన ముఖ్యమైన పాత్రకు పటేల్ 'భారతదేశపు ఉక్కు మనిషి'గా ప్రసిద్ధి చెందారు.

నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం

- రంపచోడవరం ఎంఎల్ఏ మిరియాల శిరీషాదేవి

ప్రజాభూమి,వి.ఆర్.పురం.

బడుగు బలహీనర్గాల ప్రజలకు, నిరుపేదలకు అండగా మంచి ప్రభుత్వంలో నిరుపేదలకోసం నిరంతరం, అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని, రాష్ట్ర ప్రజలు తమ సమస్యలను విన్నవించటం కోసం ముఖ్యమంత్రి కార్యాలయం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని, రంపచోడవరం శాసనసభ్య రాలు మిరియాల శిరీషాదేవి అన్నారు. వి.ఆర్.పురం మండలంలోని రేఖపల్లి గ్రామానికి చెందిన ఎస్. కె.ఇబ్రహీం, రాజుపేట గ్రామానికి చెందిన వడ్డాణపు సత్యనారాయణ, ఇరువురూ ఇటీవల ప్రయివేటు ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స చేయించుకోగా, వారు ఇరువురూ ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ అప్లై చేయడం ద్వారా మంజూరైన చెక్కులను, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి బుధవారం అందజేశారు. బాదితులు ఇబ్రహీంకు ఇటీవల వెన్నుముకకు శాస్త్రచికిత్స జరగగా, సత్యనారాయణకు శాస్త్ర చికిత్సద్వారా కిడ్నిలో రాయిని తొలగించారు. దీంతో వీరిద్దరు ఎన్నో ఇబ్బందులు ఎదురకొంటూ సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇబ్రహీంకు (87,056) ఎనభై ఏడువేల యాభై ఆరురూపాయలు, సత్యనారాయణకు (56,273) యాభై ఆరువేల రెండువందల డెబ్భైమూడు రూపాయలు మంజూరయ్యాయి. వీరికి బుధవారం రంపచోడవరంలోని శాసనసభ్యురాలు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యురాలు శిరీషదేవి బాదితులు ఇద్దరికి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యాదర్శి బొర్రానరేష్ కుమార్, పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో ఘనంగా దీపావళి సంబరాలు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

స్థానిక జగన్నాయకపురం రవీంద్రభారతి పాఠశాలలో దీపావళి 'సంబరాలు ఘనంగా నిర్వహించారు.

భారతీయ పండుగలలో ఆనంద ఉత్సాహాలతో జరుపుకునే పండుగే దివ్య విపుల దీపావళి. దీపావళి ఎందుకు జరుపుకుంటారో దాని యొక్క విశిష్టత గురించి చెప్పి ప్రజలు ఆనందంతో దీపావళి పండుగ జరుపుకుంటారని పాఠశాల ప్రిన్సిపాల్ కె.అరుణకుమార్ అన్నారు.

లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది.చికటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా విజయనికి ప్రతికగా దీపావళి పండుగగా జరుపుకుంటారని, దీప మాలికల శోభతో వెలుగొందే గృహ ప్రాంగణాల దీపముల వరుస దీపావళి అని ఎజిఎం బి. వెంకట లింగేశ్వరరావు అన్నారు.ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే అబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు,పిండి వంటలు, ఘుమఘుమలు, బాణాసంచా ఈ దివ్య దీపావళి సోయగాలని ఈ పండుగను ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున జరుపుకుంటారని శ్రీఉత్తమ చంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిన్నారుల వస్త్రాలంకరణ, వేషధారణలు, రంగు రంగుల రంగవల్లికలు, దీపకాంతులు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

పది రూపాయల నాణేలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ వెట్రి సెల్వి ని కోరిన సహాయ ఫౌండేషన్ ట్రస్ట్

ప్రజా భూమి, కామవరపుకోట

చెల్లుబాటులో ఉన్న పది రూపాయల నాణేలను కొందరు దుకాణదారులు తీసుకోవటం లేదని పది రూపాయల నాణేలు (కాయిన్స్) అందరూ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమళ్ళ మధు కలెక్టరు వెట్రి సెల్వి నీ కోరడం జరిగింది. చిల్లర సమస్యలు తలెత్తకుండా ఉండటం కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పది రూపాయల బిల్లలను ప్రవేశపెట్టారని అయితే కొందరు వ్యాపారస్తులు పది రూపాయల నాణేలను తీసుకోవటం లేదని కొనుగోలుదారులను ఇబ్బంది పెడుతున్న విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వ్యాపారస్తులు దుకాణదారులు పది రూపాయల నాణేలుజి తీసుకోకపోవడంతో ప్రజల్లో అపోహలు పెరిగిపోతున్నాయనీ, కనుక అన్ని వర్గాల వారు కూడా చెల్లబాటులో ఉన్న పది రూపాయల నాణేలను తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు వెట్రి సెల్వి నీ కోరుతూ మెమోరండం అందజేశారు. అలాగే ఇటీవల కాలంలో కలెక్టర్ సమస్యల పరిష్కార ఫోన్ నెంబర్ ద్వారా కామవరపుకోట మండలంలో ఉన్న ఎండు చెట్లను తొలగించడం, సౌత్ నా సెంటర్లోని ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫారం పనులను పూర్తి చేసినందుకు కలెక్టర్ మరియు టీమ్ మెంబర్స్ కు సహాయ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ సభ్యులు స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

కోట డిగ్రీ కళాశాలలోఘనంగా "జాతీయ ఐక్యతా దినోత్సవం"

ప్రజా భూమి, కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు పొలిటికల్ సైన్స్ మరియు ఎన్. ఎస్. ఎస్ విభాగముల సంయుక్త ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని "జాతీయ ఐక్యతా దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ముందుగా "వల్లభాయ్ పటేల్ " చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు ప్రసంగిస్తూ స్వతంత్ర భారతదేశాన్ని ఏకం చేయడానికి పటేల్ చేసిన విశేష కృషి ఫలితంగా "ఉక్కు మనిషిగా" పేరుపొందారని తెలిపారు. అనంతరం రాజనీతి శాస్త్రం అధ్యాపకుడు ధారావతు మల్లేష్ ప్రసంగిస్తూ దేశ సమైక్యత, భద్రత కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐక్యతా ర్యాలీ మరియు ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఎన్ ఎస్ ఎస్ విభాగం కో- ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, విజయ్ కృష్ణ, ఉమ, సిబ్బంది కుమార్ తో పాటు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో తొలగించిన పేర్లను అర్హులుగా ప్రకటించాలి. సిపిఎం డిమాండ్

ప్రజా భూమి, వేలేరుపాడు

పోలవరం ప్రాజెక్ట్ ముంపులో ఉన్న ఇంటి విలువల లిస్ట్ నుండి తొలగించిన అర్హుల పేర్లు యాడ్ చేయాలనీ,సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ. రవి డిమాండ్ చేశారు.వేలేరుపాడులో మండల సమీక్షా సమావేశం కారం వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానీ కి ముఖ్య అతిథి గా ఏ రవి విచ్చేసి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ, నిర్వాసితుల సమస్య పరిస్కారం చేయట్లేదనీ , సమస్యలు పెంచే పని చేస్తున్నారని హెచ్చేవా చేశారు. ఎవరు అధికారం లో వచ్చిన ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతున్నారే తప్ప నిర్వాసితుల గురించి మాట్లాడకపోవడం, వారి సమస్యలు పట్టించకపోవడం బాధాకరం అని మండిపడ్డారు. మొదటి కాంటూర్ లో తీసుకున్న గ్రామాలలో అర్హత కలిగిన లబ్ధిదారుల పేర్లు లిస్టులో నుండి తీసేసి నిర్వాసితులను గందరగోళం పడేసి, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు. ముందు ప్రాధాన్యత నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, తరువాతే ప్రాజెక్ట్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం, రామకృష్ణ జిల్లా వర్గ సభ్యురాలు నాగమణి , మండల కార్యదర్శి ధర్ముల రమేష్ ,జిల్లా నాయకులు మడివి, దుర్గారావు, మడకం ఏసు, ప్రసాద్ రెడ్డి, నర్సయ్య, వెంకటేశ్వర్లు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజి నీరు గోదావరిలో కలపడం దారుణం

-కూటమి ప్రభుత్వం ఏం చేస్తోంది ?

-ఈ దుర్భాగ్య పరిస్థితి చక్కదిద్ది అప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించండి

-మార్కండేయేశ్వర స్వామికి మార్గాని భరత్ లక్ష బిల్వార్చన

-అమ్మవారికి కుంకుమార్చన వేదాశీర్వచనం, పండిత సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం,

స్థానిక గోదావరి గట్టు వద్ద శ్రీ మార్కండేయస్వామి ఆలయంలో స్వామి వారికి గౌరవ మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్, మోనా దంపతులు లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. భరత్ పిల్లలు జయని, శివాన్ని రామ్, తల్లిదండ్రులు నాగేశ్వరరావు, ప్రసూన, సోదరుడు విజయకృష్ణ దంపతులు పాల్గొన్నారు. గోదావరి నదిలో గంగపూజ, శివాలయంలో అభిషేకం, లక్ష బిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. పెద్దింటి నీలకంఠ సారధ్యంలో నిర్వహించిన ఈ క్రతువులో వేదపండితులు వేదాశీర్వచనం చేసారు. పండిత సత్కారాలు జరిగాయి. ఈసందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ ప్రతియేటా దీపావళి ముందురోజు ఘనంగా శ్రీ ఉమా మార్కండేయేశ్వర స్వామి ఆలయంలో లక్షబిల్వార్చన చేయడం ఆనవాయితీగా వస్తోందని, అందులో భాగంగా ఇప్పుడు కూడా లక్ష బిల్వార్చన చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గంగపూజ చేయడానికి వస్తే, డ్రైనేజి నీరు గోదావరిలో కలవడం చూసి బాధేసిందని ఆయన ఆవేదన చెందారు. కార్తిక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతిరోజూ వేలమంది మంది ఘాట్లకు వచ్చి పుణ్య స్నానాలు ఆచరిస్తారని, ఇలా డ్రైనేజి నీరు కల్సిన చోట ఎలా స్నానం చేస్తారని ఆయన ప్రశ్నించారు. అసలు కూటమి ప్రభుత్వం ఏమి చేస్తోందని ఆయన నిలదీశారు. ఒకపక్క స్నానాలు చేస్తుంటే, మరోపక్క డ్రైనేజి వాటర్ ని నేరుగా గోదావరిలో కలిపేస్తున్నారన్నారు. ఇంగిత జ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇక్కడ పూజ చేయడానికి వస్తేనే దుర్వాసన వస్తోందని, అసలు ఎందుకు వచ్చాంరా బాబు అనిపిస్తోందని ఆయన అన్నారు. ఎన్నో గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇలా చేయడం దారుణమన్నారు. డ్రైనేజి వాటర్ కల్సిన ఘాట్ లో స్నానాలు చేస్తే జబ్బులు కూడా వస్తాయన్నారు. ఈమాత్రం సరిచేయకుండా పుష్కరాలు ఘనంగా చేస్తామని చెప్పడం శోచనీయమన్నారు. ఇంత దౌర్భాగ్య పరిస్థితులు నెలకొనడం దారుణమన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇక్కడ పర్యటించి వాస్తవాలు గుర్తించి, ముందు ఘాట్ లను శుభ్రం చేయండి, తర్వాత అభివృద్ధి చేద్దురు గాని అని ఆయన హితవు పలికారు. ఇక ప్రజా ప్రతినిధులుఏమిచేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అన్యాయంగా , అక్రమంగా సంపాదించుకోడానికి ఎన్నికైనట్లుగా ఉందని ఆయన విమర్శించారు. కలెక్టర్, కమిషనర్ తక్షణం ఘాట్ లకు వచ్చి పరిశీలించాలని ఆయన కోరారు. ముందు వీటిని సరిదిద్ది తర్వాత అభివృద్ధి గురించి దృష్టి పెట్టాలన్నారు.

తిరుమల దేవి పేటలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజాభూమి,టి.నరసాపురం.

మండలం లోని తిరుమల దేవిపేట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి బి. సుమలత అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు నూతన సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానం అలాగే కౌలు రైతులకు ప్రభుత్వం అందజేసే కౌలు కార్డు పై అవగాహన కల్పించడం, ఉద్యానవన శాఖకు సంబంధించి ఉద్యాన పంటల యొక్క సబ్సిడీ, వ్యవసాయ పనిముట్లు, మల్చింగ్ షీట్స్, ఎరువులు, విత్తనములు తదితర అంశాలపై రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు, సచివాలయం మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఐ పార్టీని బలోపేతం చేయాలి

కారం దారయ్య

ప్రజాభూమి, వేలేరుపాడు

అనునిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యలపై నిరవధిక పోరాటాలు కొనసాగించే సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పిలుపునిచ్చారు. బుధవారంవేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం కారం బోజ్జి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి. సిపిఐ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కారం దారయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పార్టీ శాఖ నిర్మాణం ప్రజా సంఘాల నిర్మాణం పార్టీ సభ్యత్వం త్వరగా చేయాలన్నారు. శాఖలో ఉన్నటువంటి సమస్యల్ని మండల కమిటీ కి తెలియజేయాలన్నారు. అలాగే అక్టోబర్ 31వ తేదీన ఏఐటియుసి 105 వ ఆవిర్భవ దినోత్సవాని ఘనంగా నిర్వహించాలన్నారు. డిసెంబర్ 26 కి సిపిఐ పార్టీ పుట్టి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందవ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా, ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి జండా కట్టాలని, ఫ్లెక్సీలు తోరణాలతో అలంకరించుకోవాలని పార్టీ చరిత్రని అందరికీ తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మిరియాల శివ, లక్ష్మణరావు, వంశీ, కారం రాజమ్మ, మిరియాల సీతయ్య , భరత్ ,మిరియాల ముత్యాలరావు, కారం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో జాబ్ మేళా:11 మందికి కొలువులు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో బుధవారం బుట్టాయిగూడెం,ప్రభుత్వ జూనియర్ కళాశాల, నిర్వహించిన జాబ్ మేళా కు 28 యువత హాజరు అయి 11 మంది వివిధ కొలువులకు ఎంపిక చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుసుమ తెలిపారు. ఈ జాబ్ మేళాలో పొట్లం, లగ్జరీ ల్యాండ్ లార్డ్ యూనివర్సల్ ప్రాజెక్ట్ ల కంపెనీల ప్రతి నిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్లేసెమెంట్ అధికారి కె .ప్రవీణ్, కోఆర్డినేటర్ నాగరాజు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సత్యప్రభకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జ్యోతుల శ్రీనివాసు

ప్రజాభూమి శంఖవరం

గురువారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాకు ప్రత్తిపాడులో ఆమె నివాసంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతుల ఎమ్మెల్యే సత్యప్రభ కు స్వీటు, డ్రై ఫ్రూట్స్ అందజేసి రాజకీయంగా మరింత ఉన్నత స్థాయి ఎదగాలని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ నియోజకవర్గ ప్రజలు కోటి కాంతుల చిరునవ్వులతో జీవితాంతం సుఖసంతోషాలతో ఉండాలని, సీఎం చంద్రబాబు సంక్షేమ పాలనకు ప్రజలంతా దీవెనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, జ్యోతుల రాంబాబు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి ఆలయంలో మాస శివరాత్రి పూజలు



ప్రజాభూమి, గొల్లప్రోలు

గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో ఆశ్వీయుజ బహుళ చతుర్దశి బుధవారం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు మహా గణపతి పూజ, మహన్యాస పారాయణ, 11 రుద్రాలతో, 21 రకాల ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేసి నీరాజన సప్త హారతులు సమర్పించారు. ఆలయ సేవా సమితి సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఔత్సాహిక క్రీడాకారులను ప్రొత్సహిస్తాం.. క్రీడల్లో రాణించాలి
విద్యార్థులకు యనమల ఉద్బోధ

ప్రజా భూమి తుని

విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కాన్పూర్ చాలని తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు విద్యార్థులకు ఉద్బోధించారు. ఇటీవల అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి పుట్ బాల్ టోర్నీ అండర్ 14 బాలికల విభాగంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తరుపున తుని మండలం తేటగుంట జడ్పీహైస్కూల్ కు చెందిన నట్టి ప్రశాంతి,బెక్కం వీరవనిత హాజరైయ్యారు.హెచ్ఎం పర్యవేక్షణలో వ్యాయామ టీచర్ జ్యోతి శిక్షణలో ప్రశాంతి, వీరవనిత శిక్షణ ఫలించింది.ఈటోర్నీలో ఇద్దరు విద్యార్థినులు రన్నర్స్ గా నిలిచారురాష్ట్ర స్థాయి విజేతలయిన ప్రశాంతి,వీరవనితలకు మెమోంటోలు బహుకరించిన యనమల అభినందించారు. ఈకార్యక్ర మంలో టీడీపీ యువనేత గజ్జి రాంబాబుస్కూల్ కమిటీ చైర్మన్ చామంతి దుర్గారావు పాల్గొన్నారు.

పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం
కొవ్వొత్తుల ర్యాలీ తో పోలీస్ అమరవీరులకు సంస్మరణ ముగింపు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో జరుగుతున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం 21, అక్టోబర్ ప్రారంభమై కార్యక్రమాలు అమరులైన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సంస్మరణలో భాగంగా బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం తో ముగిసింది.ఈ కార్యక్రమం కాకినాడ పట్టణం భానుగుడి సెంటర్ నందు ప్రారంభమై ర్యాలీగా పోలీస్ అధికారులు ప్రజలు అమరులైన పోలీసులను వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ కోవత్తులతో ర్యాలీగా కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఉన్న పోలీస్ అమరవీరుల స్థూపం వద్దకు చేరి, పోలీస్ అమరులకు సంస్మరణ చేసి ముగించినారు.ఈ కార్యక్రమంలో కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్ విష్ణు ఆర్మడ్ రిజర్వ్ డిఎస్పి చంద్రశేఖర్ రిజర్వుడ్ ఇన్స్పెక్టర్లు నరసింహమూర్తి, వెంకట్రావు మరియు కాకినాడ పట్టణ రూరల్ సీఐలు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనినారు.

అనపాల సేవలు చూసి ప్రతి ఒక్కరూ స్పందించాలి..
సన్మానించిన ట్రాఫిక్ సీఐలు రమేష్, రామారావు..

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

అనపాల ఆంజనేయులు చేస్తున్న సేవలు మరుపు రానివని ప్రతి ఒక్క యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని కాకినాడ ట్రాఫిక్ సిఐలు డి.రామారావు ఎస్.రమేష్ లు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ పి ఆర్ కాలేజ్ లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తూ వచ్చిన మొత్తంలో కొంత పేదలకు, అనాధ సవాల దహన క్రియలకు ఉపయోగిస్తూ 365 రోజులు రోడ్డు మీదగా వెళ్తున్న పాదచారులకు, వాహనదారులకు దాహార్తిని తీరుస్తున్న ఆంజనేయులు గొప్ప వ్యక్తిని వారు కొనియాడారు. ఈ సందర్భంగా దుస్సాలులతో జ్ఞాపకాల అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి వీ ఎస్ రెడ్డి, త్రీటౌన్స్ సి ఐ సత్యనారాయణ, పి ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ తిరుదన్యాన్ అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సానిటరీ వర్కర్ పై చర్యలు తీసుకోవాలి: నగర పంచాయతీ సమావేశంలో సభ్యుల డిమాండ్

ప్రజాభూమి, గొల్లప్రోలు



పారిశుద్ధ్య సిబ్బందిపై అజమాయిషీ చలాయిస్తూ సాధారణ వర్కర్ అయినా అధికారిలా చలామణి అవుతున్న ఎర్రంశెట్టి సత్యమోహన్ పై చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం బుధవారం చైర్ పర్సన్ గండ్రేటి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కౌన్సిలర్లు గండ్రేటి శ్రీరామ చంద్రమూర్తి, గంటా అప్పలస్వామి, గుళ్ల సుబ్బారావులు మాట్లాడుతూ శానిటరీ మేస్త్రి గా చలామణి అవుతున్న సత్య మోహన్ పట్టణ పరిధిలో కళ్యాణమండపంల వద్ద నగర పంచాయతీకి చలానా కట్టాలంటూ ఒక్కొక్క కళ్యాణమండపం నుండి 2000 నుండి 3000 రూపాయల వరకు వసూలు చేస్తూ నగర పంచాయతీకి జమ చేయడం లేదన్నారు. పట్టణ పరిధిలో 7 సచివాలయాల సెక్రటరీలు ఉండగా సాధారణ వర్కర్ పారిశుద్ధ్య సిబ్బందిపై అజమాయిషీ చేయవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పట్టణ పరిధిలో పారిశుద్ధ్యం నిర్లక్ష్యం చేస్తూ కళ్యాణ మండపముల వద్ద కే సిబ్బందిని ట్రాక్టర్ ను పంపిస్తున్నారని తెలిపారు. అలాగే పారిశుద్ధ్య సిబ్బంది వద్ద నుండి ప్రతినెలా వేతనంల నుండి కమీషన్ కూడా వసూలు చేస్తున్నట్టు వివరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సత్యమోహన్ ను తొలగించాలని కమిషనర్ ను కోరారు. అంతకుముందు వరద సహాయక చర్యల నిమిత్తం లక్ష రూపాయలు ఖర్చు చేసినట్లు అజెండాలో పొందుపరచడంతో బిల్లులు చూపించాలని సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో ఏ ఇ ప్రభాకర్ బిల్లులను సభ్యులకు చూపించారు.

పట్టణంలో ఇటీవల ఏర్పాటుచేసిన వీధి దీపములకు సంబంధించిన బిల్లు ఆమోదానికి సభ్యులు తిరస్కరించారు. వీధి దీపములు టెండర్ల ద్వారానే ఏర్పాటు చేయాలని గతంలోనే తీర్మానించి నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ రవి కుమార్,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రకాష్, వైస్ చైర్ పర్సన్ లు తెడ్లపు అలేఖ్య రాణి, గంధం నాగేశ్వరరావు, కౌన్సిలర్లు మొగలి దొరబాబు, సింగం నాగేశ్వరరావు, గొల్లపల్లి అచ్చమాంబ, మైనం భవాని, కో ఆప్షన్ సభ్యుడు మొగలి జయ బాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ తవ్వకాలపై కన్నెర్ర జేసిన యనమల
ప్రభుత్వ పాలసీ ఖచ్చితంగా అమలు కావాల్సిందే : రామకృష్ణుడు

ప్రజా భూమి తుని

మైనింగ్,ఇసుక తవ్వకాల విషయంలో ప్రభుత్వ పాలసీని కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని ఈవిషయంలో చూసీచూడనట్లు వ్యవహరిస్తే సంబంధిత అధికారులను బాధ్యులు చేస్తామని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి సభా పక్ష నేత యనమల రామకృష్ణుడు హెచ్చరించారు.ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లైసెన్సులు పొంది గ్రావెల్ తవ్వకాలు చేసుకుంటే అభ్యంతరం లేదని స్పష్టం చేసిన యనమల..దొంగచాటు వ్యవహారాలు నడిపితే ఉపేక్షించ వద్దని అధికారులను ఆయన ఆదేశించారు.తునిపరిసర ప్రాంతాల్లో పోలవరం,ఇతర చోట్ల గుట్టు చప్పుడు కాకుండా తవ్వకాలు జరుగుతున్న విషయం తెలుసుకున్న యనమల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మైనింగ్,ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వ పాలసీకి కట్టుబడి ఉన్నామని పేర్కొన్న ఆయన నిబంధనలను పాటించకుండా ఏ చర్యలు ఎంతటి వారైనా చర్యలకు వెనకాడని వద్దని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ అనుమతి లేకుండా పిడికెడు గ్రావెలైనా,ఇసుకైనా అక్రమార్కుల చేతుల్లోకి వెళ్ళరాద న్నారు.అధికారులు చోద్యం చూస్తే దండన తప్పదని హెచ్చరించారు . పోలీసు, మైనింగ్, రెవిన్యూ సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు ఆలాగే పారదర్శక విధానాలు ఖచ్చితంగా ఆయా గ్రామాల్లో అమలు జరిగే బాధ్యతను పార్టీ కార్యకర్తలు చేపట్టాలని, నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడైనా తవ్వకాలు గాని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా పార్టీ దృష్టికి తీసుకుని రావాలని ఆయన క్యాడర్ కు సూచించారు.పార్టీకి అప్రదిష్ట తెచ్చేశక్తులపై ఓ కన్నేసి ఉంచుతామన్నారు

విద్యార్థి దశ నుంచే ఆదర్శవంతమైన నడవడిక అలవర్చుకోవాలి

ప్రజా భూమి గండేపల్లి.

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు సూరంపాలెం గ్రామంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించి, పౌరుల చేత అవినీతికి వ్యతిరేకంగా ప్రమాణం చేయించారు. అవినీతి నిర్మూలన ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని పీజీసీఐఎల్ అధికారులు తెలిపారు. గ్రామ పౌరులందరూ అవినీతి రహిత భారతదేశాన్ని నిర్మించే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. తదుపరి, సూరంపాలెంలోని ప్రగతి ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు 'దేశ శ్రేయస్సులో సమగ్రత-సంస్కృతి' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డి జి ఎమ్ పవన్ కుమార్ విద్యార్థి దశ నుంచే ఆదర్శవంతమైన నడవడిక అలవర్చుకోవాలని తెలిపారు. డిజిటల్ గవర్నెన్స్ ద్వారా అవినీతిని అరికట్టే విధానాన్ని తెలియజేశారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహించారు. విద్యార్థులలో సమగ్రత, సంస్కృతి, అవినీతి నిర్మూలన అవగాహన పెంపొందించేందుకు పవర్ గ్రిడ్ ఏ విధంగా కృషి చేస్తుందో వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కోటేశ్వరరావు, ఏఎస్ఎన్ మూర్తి తదితర పవర్ గ్రిడ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేసుకోవాలి

ప్రజా భూమి జగ్గంపేట

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు నమోదు కోసం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధినేత అయినటువంటి పవన్ కళ్యాణ్ ఆదేశాల ప్రకారం జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఈరోజు అనగా బుధవారం కిర్లంపూడి మండలం లో ఉన్న కిర్లంపూడి,తామరాడ, వీరవరం, గెద్దనాపల్లి, వేలంక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులును కలిసి ఒకసామావేశం ఏర్పాటు చేసి అందరూ గ్రాడ్యుయేట్ ఓట్లును నమోదు చేసుకోవాలని అలాగే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారికి ఉపాధ్యాయులు అందరు మద్దతు ఉండాలని ఉపాధ్యాయులను, ఉపాధ్యాయ సంఘాలను కోరారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మా నాయకుడు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల ప్రకారం నేను మా జనసైనికులు కలిసి ఈరోజు కిర్లంపూడి మండలం లో ఉన్న పాఠశాలలు అన్నిటిని సందర్శించి ఉపాధ్యాయులను, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేసుకోవాలని,తమకూటమి అభ్యర్థి పారాబత్తుల రాజశేఖర్ గారికి తమ మద్దతు అందజేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఓటు నమోదుకు కావలసిన ఫామ్ 18 అప్లికేషన్ ఫార్మ్ అందించడం జరిగింది అని, అలాగే తమ పార్టీ నుంచి జగ్గంపేట నియోజకవర్గంలో అత్యధికంగా ఓట్లు నమోదు చేయడం కోసం వివిధ పాఠశాలల,సచివాలయం మరియు వివిధ హోదాలో ఉన్న సిబ్బందిని, మరియు డిగ్రీ పూర్తి చేసిన గ్రాడ్యుయేట్స్ ను కలిసి ఓట్లు నమోదు చేసే విధంగా కృషి చేస్తున్నామని , ఓట్లు నమోదు ప్రక్రియ నవంబర్ 6 వరకు మాత్రమే గడువు ఉందని డిగ్రీ పూర్తయి మూడు సంవత్సరాలైనా ప్రతి ఒక్కరూ తమ ఓటుని నమోదు చేసుకుంటారని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లపు దొరబాబు, ముర్రా సహదేవుడు,గంధం ప్రభాకర్,నందిబాబు, ఎలుగుబంటి శివ, ఆకుల నవీన్, ఎంపీటీసీ గోకేడ రాజా, కాయల మణికంఠ, గోకేడ ప్రసాద్, పాలెం బాబి ఇతరులు పాల్గొన్నారు

కందుల బలరామకృష్ణ బయోటెక్ పరిశ్రమంలో పరిశ్రమలు సిఐడి అధికారుల సోదాలు

ప్రజా భూమి పెద్దాపురం

పెద్దాపురం మండలం చినబ్రహ్మదేవం గ్రామంలోని కేబికే (కందుల బలరామ కృష్ణ) బయోటెక్ పరిశ్రమలో సీఐడీ అధికారుల సోదాలు బుధవారం నిర్వహించారు.డిస్టిలరీలకు ఎంత మొత్తంలో మద్యం సరఫరా అయింది. నిల్వ,సరఫరా వివరాలు రికార్డులను అధికారులు పరిశీలించారు. అలాగే ఆ కంపెనీలో సోదాలు చేస్తున్న 8 మంది సిఐడి అధికారుల్లో ఒక డిఎస్పీ స్థాయి అధికారితో పాటు ఇద్దరు సిఐలు ఇద్దరు సబ్ ఇన్స్పెక్టర్లు ఉన్నారు.పోర్టబుల్ ఆల్కహాల్, ఇథనల్, ఇథైల్,శానిటైజర్,ఫీడ్,ఫార్మా గ్యాస్ ప్రోడక్ట్ ఈ కంపెనీలో తయారవుతున్నాయి.

ఏపీ స్టేట్ యోగా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్గా వనం సత్యప్రియ

ప్రజాభూమి ప్రతినిధి
పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం ఆంధ్ర ప్రదేశ్ యోగా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వనం సత్యప్రియ ఎంపిక అయ్యారు.కాకినాడ జిల్లా అధ్యక్షులుగా,పిఠీకాపుర యోగా విద్యాపీఠం నుండి గత 20 సంవత్సరాలనుండి కొన్ని వేల మంది యోగా విజేతలుగా తీర్చి దిద్ది వారిని జాతీయ,అంతర్జాతీయ యోగా పోటీలో గెలుపొందేలా కృషి చేసి పిల్లలతో పాటు మహిళలకు, పెద్దలకు యోగా అభ్యసం నేర్పించి, కోచ్ లను,జడ్జిలగా వారిని రూపొందించారు.ఆమె చేసిన సేవలు గుర్తించి అంతర్జాతీయ యోగా సేవక్ అవార్డు, యోగారత్న, ఖేల్ ఆచార్య, యోగా భారతి, బెస్ట్ యోగా టీచర్ అవార్డు, నోవా వరల్డ్ రికార్డుచే మోస్ట్ ఇన్స్పైరింగ్ టీచర్ వంటి ఎన్నో ఏపీ స్టేట్ యోగా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొత్తగా ఆమెకు బాధ్యలు స్వీకరించారు.కొత్తగా నియమితులైన ఏపీ యోగ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సత్యప్రియ, మాజీ ఎమ్మెల్యే టిడిపి పార్టీ ఇంచార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ, కాకినాడ జిల్లా యోగా అసోసియేషన్ చైర్మన్ వనం వీరబాబు,స్పోర్ట్స్ ఆథారిటీ హెడ్ కోచ్ శ్రీనివాస్ పట్టణ ప్రముఖులు పలువురు అభినందనలు తెలిపారు.

భాష్యం పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుక

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం భాష్యం పాఠశాలలో దీపావళి వేడుకలను విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు.దీపావళి పండుగ వివిధ వేషధారణలతో కృష్ణుడు మరియు సత్యభామ దేవి వేషధారణలో పిల్లలు అలరించారు.పాఠశాల ప్రిన్సిపల్ పాలుపర్తి వేణు మాట్లాడుతూ భారతీయ పండుగల యొక్క విశిష్టతను తెలియజేసే విధంగా ఈ పండుగ నిర్వహించామని అదేవిధంగా ఎకో ఫ్రెండ్లీ దివాళి యొక్క ఉద్దేశాన్ని విద్యార్థులకు బలంగా తెలియజేయాలని ఉద్దేశంతో గ్రీన్ దివాళి మరియు ఎకో దీపావళి అని నినాదాలు చేయించారు.పాఠశాల ప్రైమరీ హెచ్ఎం అరుణ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయం పట్ల విద్యార్థులకు ఎక్కువ అవగాహన కలిగే ఉద్దేశంతో పండగ నిర్వహించామని తెలియ జేశారు.పాఠశాల ఆవరణ అంతా దీపాలతో అలంకరించి విద్యార్థులచే దీపావళి సామాన్లు కల్పించి ఉత్తేజపరిచారు .విద్యా సంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ మరియు జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.వేణు, చాన్స్ హెచ్ఎం.అరుణ మరియు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి లీడర్ మురళీ కృష్ణంరాజుతో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్

ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గం,ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో వైసీపీ నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజుని ఆయన నివాసంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన మీడియా కార్యవర్గాన్ని మురళీ కృష్ణంరాజు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.నూతన కార్యవర్గంతో పాటు సభ్యులందరినీ ఆయన పరిచయం చేసికుని అభినందనలు తెలిపారు.ముందుగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనని ఘనంగా సన్మానించగా అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దాకారపు కృష్ణ,ప్రధాన కార్యదర్శి తుమ్మల సుబ్బు,గౌరవ అధ్యక్షులు ప్రత్తి శ్రీనివాస్ (సివిఆర్ వాసు),మానూరి గంగరాజులతో పాటు ప్రధాన నూతన కార్యవర్గాన్ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మీ యూనియన్ సభ్యులకు ఎప్పుడు ఎటువంటి అవసరం వచ్చినా నేను ముందుంటానని భరోసా ఇచ్చారు. ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి, కిర్లంపూడి మండలాల ఎలక్ట్రానిక్మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మోడరన్ హైస్కూల్ విద్యార్థి!

ప్రజాభూమి, రామచంద్రపురం.

మలికిపురంలో మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ లెవెల్ పోటీలలో మోడరన్ హైస్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న బోను అభిషేక్ స్కూల్ గేమ్స్ లెవెల్ లో బ్యాడ్మింటన్ టీమ్ విన్నర్ గాను, అలాగే వ్యక్తిగత విభాగంలో స్టేట్ లెవెల్ లో రన్నర్ గా నిలిచి సత్తా చాటినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ అభిషేక్ నవంబర్ 17నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రములో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటాడని తెలిపారు. జాతీయ స్థాయి పోటిల్లో కూడా అభిషేక్ మెరుగ్గా రాణించాలని రావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అభిషేక్ ను అధినేత జి. వి. రావు, అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి, హెడ్ మాస్టర్ ఎం. చిట్టిబాబు, మోడరన్ స్టాఫ్ అభినందించారు.

ఈ దీపావళి ప్రజల్లో మరిన్ని వెలుగులు నింపాలి !
ప్రజలకు మంత్రి సుభాష్ దీపావళి శుభాకాంక్షలు

ప్రజాభూమి, రామచంద్రపురం

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో సాగుతున్న ప్రగతి పథానికి అడుగడుగునా అడ్డుపడే నరకాసురులపట్ల అప్రమత్తంగాఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు సూచించారు.దీపావళి పండుగ సందర్భంగా ఆయన తెలుగు ప్రజలు, కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యముందన్నారు.మన కుటుంబంలోనూ, సమాజంలోనూ భూమండలం అంతా కప్పిన అంధకారాలుపటాపంచలు అయ్యేవిధంగా దీపాలను వెలిగించి దివ్య దీపావళిగా జరుపుకోవాలని సుభాష్ ప్రజలను కోరారు.లక్ష్మీదేవి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఇల్లు సకల శుభాలు, సిరి సంపదలతో విరాజిల్లాలని కార్మికశాఖ మంత్రి సుభాష్ ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమాన్ని కోరి రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా,చిరు దివ్వెలు వెలిగించి, పటాకులు కాలుస్తూ దీపావళి పండుగ సంతోషంగా జరుపు కోవాలని ఆయన ప్రజలకు, కార్మికులకుపిలుపు నిచ్చారు.

ధన్వంతరి అనుగ్రహం ప్రజలందరికీ ఉండాలి!
డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.

ప్రజాభూమి, రామచంద్రపురం.

ధన్వంతరీ దేవుని అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఆనందంగా కొనసాగాలని తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ప్రార్థించారు. కొంగోడు గాయత్రీ పీఠంలో కేఎస్ బాబు ఆధ్వర్యంలో ధన్వంతరి వ్రత వేడుకలు జరిగినవి డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అలయన్స్ క్లబ్ గొల్లపాలెం అధ్యక్షులు పుష్పలత పరిసర ప్రాంత వైద్యులు ఈ ధన్వంతరి వ్రతాన్ని ఆచరించారు .పురోహితులు మాట్లాడుతూ ఆరోగ్యానికి అధిపతిదేవుడు అయినటువంటి ధన్వంతరి దేవుని వ్రతం ఆచరించడం చాలా శ్రేష్టమని సర్వేజనా సుఖినోభవంతు అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని ఈ వ్రతం దీపావళికి ముందు వచ్చే ప్రయోదశినాడు ఆచరించడం ఉత్తమం అని తెలియజేశారు. కార్యక్రమంలో సూరిబాబు శ్రీను సుధాకర్ శ్రీను జెవివి ప్రసాద్,, ఆచారి చిక్కాల, నాగేశ్వర,, పరిసర ప్రాంత ప్రజలు ఈ వ్రతాన్ని ఆచరించారు అన్నప్రసాద వితరణ అనంతరం భక్తులకు సత్యనారాయణ బాబు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రజలకు భారత చైతన్య యువజన పార్టీ ఇన్చార్జి శుభాకాంక్షలు!

ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలకు భారత చైతన్య యువజన పార్టీ ఇన్చార్జి బిర్లా శ్రీ నివాస్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈమేరకు బుదవారం ఆయన రామచంద్రాపురంలో మాట్లాడుతూ చెడుపై మంచిని సాధించిన విజయానికి ప్రత్యేకగా చీకటిని పారదోలే వెలుగులు పండుగ దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రత్యక్షమందన్నారు సమాజంలోనూ భూమండ లంలోనూ అంతా కప్పిన అంబకారాలను పటాపంచలు అయ్యే విధంగా దీపాలను వెలిగించి దివ్య దీపావళిని జరుపుకోవాలని ఆయన కోరారు లక్ష్మీదేవి కృపాకటాక్షాలు నియోజవర్గ ప్రజలపై ఉండాలని ఆకర్షించారు అలాగే మీడియా మిత్రులకు నియోజక వర్గ ప్రజలకు భారత చైతన్య యువజన పార్టీ. అభిమానులకు. భారత చైతన్య యువజన పార్టీ. అధ్యక్షులు. బోడే రామచంద్రా యాదవ్ కి. దీపావళి సందర్భంగా.నాహృదయ పూర్వక. హదన్యవాదాలుతో దీపావళి శుభాకాంక్షలు శ్రీనివాస్ తెలియజేశారు.

6 వ రోజు కొనసాగిన క్లాప్ డ్రైవర్ ఆందోళన
న్యాయం జరుగుతుందని డ్రైవర్లకు అదనపు కమీషనర్ హామీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ నగర పాలక సంస్థ క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) వాహన డ్రైవర్ల బకాయి జీతాలు చెల్లించాలని 25 వ తేదీ ప్రారంభించిన ఆందోళన 6 వ రోజైన బుధవారం కూడా కొనసాగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పలివెల వీరబాబు, డ్రైవర్స్ యూనియన్ సీనియర్ సభ్యుడు ఎం. శివశంకర్ లు మాట్లాడుతూ పండగలో కూడా కార్మికుల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రాష్ట్ర అధికారులు జోక్యం చేసుకుని బకాయి జీతాలు చెల్లించాలన్నారు. కార్మికులు నెల అంతా కష్టపడి తమ కుటుంబాన్ని పోషించుకోవడం కోసమే పనిచేస్తారని ఆ విధంగా పనిచేసిన కార్మికులకు మూడు నెలలుగా జీతాలు బకాయి ఉంటే జీవనం ఎలా సాగించాలని ప్రశ్నించారు. బకాయి జీతాలు విడుదల తో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలన్నారు. జిఓ నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం 24,500 రూ అమలు చేయాలన్నారు. అదనపు కమీషనర్ సుధాకర్ ను కలవగా సోమవారం నాటికి ప్రభుత్వం నుండి క్లారిటీ వస్తుందని, క్లాప్ డ్రైవర్స్ అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంతోష్, ఇస్మాయిల్, విక్టర్, కొండబాబు, శివశంకర్, గంగాధర్, అరుణ్ కుమార్, సూరిబాబు, భైరవ స్వామి, దుర్గాప్రసాద్, దుర్గ బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు సౌకర్యాని ఏర్పాట్లు!

కార్యనిర్వహణాధికారిణి భవానీ.
కార్తీక మాసం సందర్భంగా నెలరోజుల పాటు ప్రత్యేక ఏర్పాట్లు.
ఉదయం 4 గంటలనుడి సాయంత్రం 4గంటలవరకు ప్రత్యేక అభిషేకాలు.
సప్త గోదావరిలో ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లు సిద్ధం.
వృద్ధులు,దివ్యాంగులు, చిన్నపిల్లలకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు.

ప్రజాభూమి, రామచంద్రపురం

దక్షిణ కాశీగా భాసిల్లుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రంమైన శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీభీమేశ్వరస్వామి వారి దేవస్థానం, ద్రాక్షారామంలో వచ్చే నెల 2వ తేది నుండి నుండి డిసెంబర్ 1వరకు నెలరోజుల పాటు కార్తీకమాస మహోత్సవాలు సందర్భంగా భక్తులకు అన్నీ సౌఖర్యాలను ఏర్పాటు చేస్తున్నామని దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి, సహాయ కమిషనరు అల్లు వెంకట దుర్గా భవాని తెలియజేశారు. ఈమేరకు బుధవారం ఆమే మీడియాతో మాట్లాడుతూ కార్తీక మాసంలో దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు వసతి సౌకర్యము,అన్న ప్రసాదం, విశిష్ట దర్శనం, శీఘ్ర దర్శనం వంటి వివిద రకాల దర్శనములకు క్యూ లైన్స్ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు . అలాగే కార్తీక సోమవారాలలో తెల్లవారు జామున 4.గంటల నుండి దర్శనాలు కల్పిస్తున్నామని రాత్రి సమయం లో యాత్ర బుస్సులు భక్తులు వచ్చి దర్శనాలు చేసుకునే వరకు ఆలయం తెరిచియుంటుదని తెలియజేసారు .అదే విధంగా దేవస్థాన అన్నదాన భవనం నందు ప్రతీ రోజు ఉదయం10.గంటల నుండి సాయంత్రం 3.00 గం. వరకు భక్తులకు అన్న ప్రసాదం అందజేయుడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలియజేసియున్నారు.

ఈ దేవస్థానం కేంద్ర పురావస్తు శాఖ వారి పరిధిలో ఉన్న కారణంగా శాశ్వత కట్టడాలకు అనుమతులు ఇవ్వని నేపథ్యంలో యాత్రికులకు ఉత్తర గోపురం వద్ద, స్టేడియం ప్రక్కన, దక్షిణ గోపురం వద్ద, బల్ల మార్కెట్ నందు తాత్కాలిక టాయిలెట్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేసారు. యాత్రికులకు ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్ మళ్లించడం, పార్కింగ్ కు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్షేత్రం నందు గల సప్త గోదావరి నది చాలా విశిష్టత ఉన్నదని ఈ సప్త గోదావరి నందు భక్తులు స్నానాలు ఆచరించడానికి గల ఏర్పాట్లు ఎప్పటికప్పుడు నీరుని శుద్ధి చేయడం, స్త్రీలు బట్టలు మార్చు కొనుటకు తాత్కలిక గూడారాలు ఏర్పాట్లు చేశామన్నారు . ప్రమాద నివారణకు సప్త గోదావరి నది నందు బారి గేట్లు, గజ ఈత గాళ్ళు ను ఏర్పాటు చేశామన్నారు.దేవస్థానం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుటకు గాను పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేశామన్నారు .సదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు రాత్రి బస, వసతి నిమిత్తం దేవస్థాన డార్మే ట్రీలను రీపేర్లు చేసి రంగులు వేయించి సిద్ధంగా ఉంచామన్నారు అదే విధంగా భక్తులు ఎక్కువ సేపు క్యూలైన్ లో వేచి ఉండకుండా. శీఘ్ర దర్శనం రూ.50/- విశిష్ట దర్శనం రూ.100/- ఉచిత దర్శములు ఏర్పాట్లు చేశామన్నారు క్యూ లైన్ లో ఉండే భక్తులకు ఎండ తగలకుండ షామియానాలు వేయిస్తున్నామని ఎండలకు కళ్ళు కాలకుండా క్వాయిర్ మేట్లు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

వృద్ధులకు,దివ్యాంగులకు, చిన్న పిల్లలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నామని పాలు, బిస్కేట్లు, వాటార్ ను సేవ సిబ్బంది తో క్యూ లేన్ లో పంచిపెడుతున్నామని తెలియజేసీయున్నారు. వి.ఐ.పి ప్రొటోకాలు దర్శనాలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక సిబ్బందిని టీమ్ క్రింద ఏర్పాటు చేసి సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. అలాగే ఉదయం4. గంటల నుండి సాయంత్రం4 గంటల వరకు అభిషేకాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. యావన్మంది భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వార్ల శ్రీ అమ్మ వార్లను దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించ వలసినదిగా కోరుతున్నట్లు ఇవో భవానీ తెలియజేశారు.

మహిళల స్వయం ఉపాధికి మంత్రి సుభాష్ తొలి అడుగులు!

మంత్రి సుభాష్ చొరవతో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ప్రణాళికలు.
134 మంది వితంతువుల జీవితాల్లో వెలుగులు.
రామచంద్రపురం నుంచే శ్రీకారం.

ప్రజాభూమి,రామచంద్రపురం .

రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి చిన్న పరిశ్రమలు,మధ్యతరహా, భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన నియోజవర్గం రామచంద్రపురం నుంచే శ్రీకారం చుట్టారు. తొలి ప్రాధాన్యతలో క్రమంలో 134 మంది భర్తలను కోల్పోయి పుట్టడు కష్టంలో ఉన్న వితంతువులను ఆదుకునేందుకు జిల్లా పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు, సలహాలు అందించే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గంలోని పార్టీలకు అతీతంగా 134 మంది వితంతులను గుర్తించి, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ లు స్థాపించుటకు వారికి అవగాహన కల్పించమన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైననిధులు బ్యాంకు ద్వారా రుణం,మిగిలిన భాగం తాను వ్యక్తిగతంగా వేసుకుంటానని, అవసరమైతే దాతల సహకారం తీసుకుంటామన్నారు. ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణం కోసం రామచంద్రపురం దగ్గరలో ఐదు ఎకరాల స్థలం గుర్తించి రెవిన్యూ అధికారుల ద్వారా ఇండస్ట్రియల్ పార్కు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా అభివృద్ధి ధ్యేయంగా, మహిళల స్వయం ఉపాధి కోసం చేపడుతున్న ఈ మహోన్నత కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారం, ప్రోత్సాహం ఉందన్నారు. పదిమంది మహిళా సభ్యులను గ్రూపుగా ఏర్పాటు చేసి, గ్రూపు పర్యవేక్షణ కోసం ఒక ఇన్చార్జిని నియమిస్తామన్నారు. చిన్న తరహా పరిశ్రమలపై అవగాహన కల్పించేందుకు పూర్తిస్థాయి శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన, వారి అవసరాలు తీరడంతో పాటు స్వసక్తితో పైకి ఎదుగుతారు అన్నారు. లక్ష రూపాయల నుంచి పది లక్షల వరకు వారి వారి పరిశ్రమలు ఆధారంగా రుణాల మంజూరుకు కృషి చేస్తామన్నారు. జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి కోసం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎంఈజీపి పథకం ద్వారా ఎనిమిదవ తరగతి పాస్ అయితే రూ. 50 లక్షల వరకు రుణం మంజూరు చేస్తుందని అన్నారు. అందులో 35 శాతం అంటే 18 లక్షలు సబ్సిడీ గా ఉంటుందన్నారు. ఎనిమిదవ తరగతి లోపు చదువుకున్న వారికి రూ. 10 లక్షల వరకు రుణం మంజూరు చేస్తారని అన్నారు. కొవ్వొత్తులు,అగరబత్తులు, చీపుర్లు, రెడీమేడ్ చపాతీలు, పూల దండలు, మునగాకుల పొడి, కూరగాయల, ఆకుకూరలు పొడి, సబ్బులు తయారీ, ఎడిబుల్ కప్స్, పేపర్లు, ఐస్ క్రీమ్ కోన్ కప్పులు, టీ కప్పులు తదితర వస్తువులు తయారు చేసేందుకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. వీటి తయారీ ద్వారా పర్యావరణ పరిరక్షణ కూడా కాపాడుకోవచ్చు అన్నారు. ఏ పరిశ్రమపై ఆసక్తి ఉందో నిర్ణయించుకుని ముందుకు వస్తే కార్యాచరణ అమలు చేస్తామన్నారు. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ ద్వారా వేలాదిమంది ఉపాధి పొందుతూ కోట్ల రూపాయలు ఆర్థిస్తున్నారని ఉదాహరించారు. అనంతరం మంత్రి సుభాష్ మహిళలు పారిశ్రామికంగా అభివృద్ధి చిందితేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా సంక్షేమం దిశగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన లభించింది అన్నారు. పరిశ్రమల ఏర్పాటులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన యంత్రాలు, తదితర అంశాలు అధికారులు వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ ఇంచార్జ్ చంద్రశేఖర్ , మేడిశెట్టి శేషారావు, మేడి శెట్టి సూర్య నారాయణ, కాజులూరుమండల జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ,చిర్రా రాజకుమార్, వాతాబత్తుల విజయ్ కుమార్, సుందరపల్లి జానకిరామ్, గుబ్బల శ్రీను, సయ్యద్ చాన్ బాబు, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనివర్సిటీ ఉమెన్ క్రికెట్ టీమ్ సెలకన్స్ పోటీలను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. బుధవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ పోటీలకు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల నుండి మహిళ క్రికెట్ క్రీడాకారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, స్పోర్స్ బోర్డ్ ఇన్చార్జ్ సెక్రటరీ, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, స్థానిక సిఐ ఎస్.పి.వీరయ్య గౌడ్ హాజరై క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి పోటీలను ప్రారంభించారు. ఉమెన్ క్రికెట్ పోటీలలో ప్రతిభ కనపరచిన 15 మంది విద్యార్థులను విశ్వవిద్యాలయ జట్టుగా ఎంపిక చేసి నవంబర్ 15 నుండి మైసూర్ లోని మైసూరే యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ పోటీలకు పంపిస్తామని స్పోర్స్ బోర్డ్ ఇన్చార్జ్ సెక్రటరీ, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ చైర్మన్, ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.ఎస్.దేవానంద్, అబ్జర్వర్ డా.సెలున్ రోజ్, సెలక్షన్ కమిటీ మెంబర్స్ డా.ఫణీంద్ర, సుధారాణి, రాజానగరం ఎస్.ఐ.మనోహర్ మరియు యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లా సివిల్ సప్లై కార్యాలయంలో రాష్ట్ర డైరెక్టర్ మోకా ఆనంద్ సాగర్

ప్రజా భూమి ముమ్మిడివరం

అంబేద్కర్ కోనసీమ జిల్లా సివిల్ సప్లై ఆఫీస్ నందు, కొత్తపేట డివిజన్ రైతు సేవా కేంద్రాల ధాన్యం కొనుగోలు సిబ్బంది శిక్షణా తరగతులు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ మోకా ఆనంద్ సాగర్ గారు పాల్గొని ప్రసంగించారు. రైతులను దళారుల చేతులలో మోసపో కుండా, రాష్ట్ర ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధరలు గురించి వివరించి, రైతులకు సిబ్బంది అండగా ఉండాలని, అన్నదాతలు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం బాగుంటుం దన్నారు. ఈ సందర్భం గా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఎం బాల సరస్వతి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రైతు సేవ కేంద్రాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.బోసు బాబు జిల్లా సహాయ మేనేజర్, నాగేశ్వరరావు అసిస్టెంట్ మేనేజర్ శిక్షణా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని దేవున్ని ప్రార్థించిన మంత్రి దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటు న్నానన్నారు.. కారు చీకట్లను దీపాల కాంతులు తరిమేసినట్లుగా ప్రజల కష్టాలను తరిమేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. చీకట్లను చెరిపేసే దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు తేవాలని, ఒక్కొక్క దీపం వెలిగిస్తూ చీకట్లని పారద్రోలినట్లుగా.. ఒక్కొక్క మార్పు సాధించు కుంటూ బంగారు భవిష్యత్ ను నిర్మించుకుందామని సూచించారు. అష్టలక్ష్ములు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ పండగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని మంత్రి దుర్గేష్ సూచించారు.

కంది పంటలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలుపుతున్న ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం బుధవారం పెద్ద యాచవరం, పెద్ద నాగులవరం గ్రామాల యందు ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కంది పొలంను రైతులతో కలిసి పరిశీలించిన ఆయన కంది పంటలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. తదనంతరం సమావేశంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి వివరిస్తూ, శనగ, మినుము, మొక్కజొన్న, జొన్న పంటలకు డిసెంబర్ 15 లోపు, వరికి డిసెంబర్ 31 లోపు బీమా రైతులు చెల్లిచాలని, తద్వారా పంటలకు దిగుబడి ఆధారంగా గాని, వాతావరణం ఆధారంగా గాని నష్టం వాటిల్లినట్లయితే పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. హెచ్.ఓ రమేష్ బాబు ప్రస్తుతం ఉద్యానవన శాఖలోని పథకాలను గురించి తెలిపారు. పశుసంవర్ధక శాఖ ద్వారా ఆర్.యస్.కె లలోని వెటర్నరీ అసిస్టెంట్స్ ప్రస్తుతం పశుగణన చేపట్టడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ పశుగణన చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద యాచవరం, పెద్ద నాగులవరం ఆర్ యస్ కె సిబ్బంది జయంతి, నవ్య భారతి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం వందేళ్లు వర్ధిల్లాలి ప్రజాసేవ కొనసాగించాలి అని గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్&మార్కాపురం మాజీ ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగార్జున రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సయ్యద్ గౌస్ మోహిద్దీన్. వందేళ్లు వర్ధిల్లాలని ఆయన ప్రజాసేవ నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. వైసీపీకి నాగార్జున రెడ్డి సేవలు ఎంతో అవసరమన్నారు. ఎమ్మెల్యేగా నాగార్జున రెడ్డి అందించిన సేవలను ప్రజలు గుర్తిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సేవతో జనంమెచ్చిన నేతగా నాగార్జున రెడ్డి పేరొందరని ఆయన ప్రశంసించారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో నిత్యం మమేకమయ్యే నేత నాగార్జున రెడ్డి అని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ప్రశంసించారు.

వాసని విద్యానికేతన్ లో ముందస్తు దీపావళి సంబరాలు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం లోని వాసని విద్యానికేతన్ నందు ప్రిన్సిపల్ డైరెక్టర్ కె. రంగయ్య, ఏవో. రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి సంబరాలు అట్టహాసంగా జరిగాయి. సత్యభామ నరకాసురుణ్ణి వధించిన సందర్భంగా చెడు పై మంచి గెలిచిన సందర్భంగా మరియు కీడు అదే చీకటిని పారదోలి మంచి అనే వెలుగులు విరజమ్మే కాంతులతో దీపావళి జరుపుకుంటాము. అవి రంగయ్య ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో పిల్లలచే కాకరొత్తులు కల్పించి బాణాసంచా లో దీపాల తో అంగరంగ వైభవంగా పూజ చేసి ప్రతి విద్యార్థినీ విద్యార్థులతో బాణాసంచా కాల్పించారు. ఉపాద్యాయినీ ఉపాధ్యాయులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు

విజేతగా నిలిచిన క్రికెట్ టీం ను అభినందించిన యు సి ఐ ఎల్ సిఎండి సంతోష్ కుమార్ సంతృప్తి

ప్రజాభూమి,వేముల

వేముల మండలం యురేనియం కార్పొరేషన్ లో, మంగళవారం డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ స్థాపించి 70 ఏళ్ల కాలం పూర్తి చేసుకున్న సందర్భముగా యూసీఐఎల్ గ్రౌండ్ నందు మంగళవారం క్రికెట్ టోర్నమెంట్ మ్యాచులు జరపడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూసిఐఎల్ సిఎండి సంతోష్ కుమార్ సంతృప్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి గొప్ప కార్యక్రమం చాలా సంతోషకరమని తెలిపారు . అనంతరం మంగళవారం ఫైనల్ మ్యాచ్, మైనింగ్ మెవరిక్స్ మరియు కింగ్స్ లెవెన్ కి మధ్యన ఫోటో పోటీగా జరిగి అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆడిన మైనింగ్ మెవరీస్ 7 వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసినది. తరువాత రెండవ ఇన్నింగ్స్ ఆడిన కింగ్స్ ఎలెవన్ 6 వికెట్లు కోల్పోయి 70 పరుగులు చేసింది. ఫైనల్ గా మైనింగ్ మెవరీస్ టీం 46 పరుగుల తేడాతో విజయం సాధించడం జరిగింది. గెలుపొందిన టీం ను ఆయన అభినందించి అనంతరం గెలుపొందిన టీం కు,రన్నర్స్ టీంకు ట్రోఫీ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి గేమ్స్ ఎంప్లాయిస్ లో స్పోర్ట్స్ జరపడం వలన యువతలో ఉత్సాహం ఉంటుందని యువత క్రికెట్ మ్యాచ్ ఆడడం ఎంతో అవినాయకరమని, ఇలాంటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఫైనల్స్ మహంతి, జనరల్ మేనేజర్ ఎమ్మెస్ రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, కిషోర్ భగత్, మైండ్ మేనేజర్ శేఖర్ బాబు, సుపరిండెంట్ డాక్టర్ బి నవీన్ కుమార్ రెడ్డి, మరియు ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

మోడీ పాలనలో దేశం అప్పుల భారత్

- చంద్రబాబు పాలనలో రుణాంధ్రప్రదేశ్- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

ప్రజాభూమి, కడప

మోడీ పాలనలో దేశం అప్పుల భారత్, చంద్రబాబు పాలనలో రాష్ట్రం రుణాంధ్రప్రదేశ్ గా తయారైన్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకినట్లు అప్పుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఉందన్నారు. గత జగన్ పాలనలో ఆర్థిక క్రమశిక్షణ లోపించింది, అందినకాడికీ అప్పులు తేవడం జరిగింది, రాష్ట్ర అప్పుల కుప్ప అయిందని టిడిపి, జనసేన, బిజెపి లు విమర్శించాయని అన్నారు. ఇప్పుడు ఇదేపని చంద్రబాబు ప్రభుత్వం చేస్తోందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, దేశాన్ని అప్పుల భారత్, అప్పుల ఆంధ్రప్రదేశ్ చేయవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందన్నారు.

జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో సురక్షిత మంచినీటి ట్యాంకు ప్రారంభోత్సవం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పెద్దారవీడు మండలం కలనూతల గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బంది పడుతున్న విషయం ఎస్సీ కాలనీ పెద్దలు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ దృష్టికి తీసుకొనిరాగా సొసైటీ డైరెక్టర్ బిషప్ రెవ.డాక్టర్ గుర్రం.శేఖర్ గారు త్రాగునీటి బోర్ ను ఏర్పాటు చేసి వాటర్ ట్యాంక్ కట్టించడం జరిగింది. ఈ సురక్షిత మంచినీటి బోర్ వేయుట కొరకు సహకరించిన విదేశీ దాత అమెరికా దేశం నుంచి విచ్చేసిన స్కాట్ కామ్ పెన్ గారు మరియు పెద్దారవీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్ జాన్ సుందరమ్ చేతుల మీదుగాప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవ అనంతరం కలనూతల గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ చప్పల్లి కనకదుర్గా మార్కాపురం , డాక్టర్ జి నారాయణ రావు సివిల్ అసిస్టెంట్ సర్జన్ హైదరాబాద్ నుంచి విచ్చేసి 110 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.

తదుపరి రోగులందరికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాబర్ట్ ఎ జోసఫ్ హైదరాబాద్, జె.ఎల్ యమ్ సొసైటీ ట్రెజరర్.సునీతా రూత్ బెన్ని, కో ఆర్డినేటర్ యమ్ యస్ విజయ్ కుమార్, సూపర్వైజర్స్ సింగా ఏసన్న, బుట్టి దిలీప్ కుమార్, భూతపాటి సాల్మన్, తిమ్మిరి బానుచందర్, మాచర్ల కొటేశ్వరావు, కాలనీ పెద్దలు కటికల సాల్మన్, చిలక యోసేపు, చిలక పోలయ్య, కటికల సామేలు, యద్దనపూడి ఆంబ్రోస్, కటికల దావీదు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

భాష్యం స్కూల్ లో ముందస్తు దేపావళి సంబరాలు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం భాష్యం స్కూల్ లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందస్తు దేపావళి సంబరాలు. భాష్యం స్కూల్ లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నోటి వేడుక కు ముఖ్యని అధ్యక్షలు ప్రిన్సిపాల్ కె.వి. నాగరాజు దీపావళి గురించి సందేశం ఇస్తూ, పూర్వం నరకాసురుడు శినే రాక్షసుడు ప్రజలను ఫీడిస్తూ, బాధించేవాడని, అటువంటి సమయం లో శ్రీకృష్ణుడు, సత్యభామతో కలిసి యుద్ధం చేసిబీ సత్యాభాయ చేతిలో వధింపబడ్డాడు. కావున ప్రజలంరీ దీపాలు వరుసగా ఉంచి, వివిధ రకాల బాణసంచా పేలుస్తూ దీపావళి పండుగ జరుపుకుంట్ల ఈ కారనిక్రమానికి ఆటిల్ బామ్స్ ఇన్చార్జ్ హేయసుధ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రత్యేక అంకరణల పాల్గొన్నారు. కాబట్టి విద్యార్థులు ప్రతి ఒక్కరూ చెడుపై మంచి ఎప్పుడూ గెలుస్తుందని వివరించారు. వేడుక కు ముఖ్యని అధ్యక్షలు ప్రిన్సిపాల్ కె.వి.నాగరాజు దీపావళి గురించి సందేశం ఇస్తూ, పూర్వం నరకాసురుడు శినే రాక్షసుడు ప్రజలను ఫీడిస్తూ, బాధించేవాడని, అటువంటి సమయం లో శ్రీకృష్ణుడు, సత్యభామతో కలిసి యుద్ధం చేసిబీ సత్యాభాయ చేతిలో వధింపబడ్డాడు. కావున ప్రజలంరీ దీపాలు వరుసగా ఉంచి, వివిధ రకాల బాణసంచా పేలుస్తూ దీపావళి పండుగ జరుపుకుంట్ల ఈ కారనిక్రమానికి ఆటిల్ బామ్స్ ఇన్చార్జ్ హేయసుధ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రత్యేక అంకరణల పాల్గొన్నారు. కాబట్టి విద్యార్థులు ప్రతి ఒక్కరూ చెడుపై మంచి ఎప్పుడూ గెలుస్తుందని వివరించారు.

నేషనల్ హైవే రోడ్డు భూసేకరణ ఆక్రమణలపై నిగ్గు తేల్చాలి : సిపిఐ డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :

బెంగుళూరు వయా అనంతపురం శింగరాయకొండ అమరావతి కి వెళ్లి 167 బి జాతీయ రహదారి భూసేక రణలో కోల్పోయిన భూముల నష్ట పరిహారంలో జరిగిన అక్రమాలపై జిల్లా ఉన్నతాధికారులు నిగ్గు తేల్చా లని, భూములు కోల్పోయిన రైతుల అకౌంట్లో జమ చేయాలని సిపిఐ బద్వేలు ఏరియాసహాయకార్యదర్శి పిడుగు మస్తాన్ ,సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ లుడిమాండ్ చేశారు. బుధవారం పోరుమామిళ్ళ మండల తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి జాతీయ రహదారి భూసేకరణ లో జరిగిన అక్రమాలపై సీపీఐ నేతలు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ 167 బి జాతీయ రహదారి నిర్మాణమునకు కావాల్సిన భూముల భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం రైతులకు ఇవ్వడంలో, రెవెన్యూ రికార్డులను తారుమారుచేసి ఎలాంటి భూములు పోకున్నా వారికి నష్టపరిహారం రాసి రికార్డుల ను తారుమారు చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, ఏఐటియుసి నాయకులు పీరయ్య, డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల మండల రెవెన్యూ అధికారులుదళా రి తిమ్మారెడ్డి నరసింహారెడ్డినీ అడ్డు పెట్టుకొని రికార్డులను తారుమారు చేసి వచ్చిన సొమ్ములో వాటాలను పంచుకున్న డిప్యూటీ తహశీల్దార్ సంజీవరెడ్డి, మండలసర్వేయర్ జానీ పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.అలాగే జాతీయ రహదారి 167 బి లో భూమి కోల్పోయిన సనమాల చెన్నయ్యకు, బొప్పాపురం గ్రామా నికి చెందిన పేద దళిత కుటుంబా లకు చెందిన వారి ఇల్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వక పోగా, రెవెన్యూ అధికారులు తప్పు డు రికార్డులను సృష్టించి కేవలం అగ్రకులాల కు చెందిన "రెడ్డి" పేరు కలిగి భూములు రోడ్డుకు పోకుండా దూరంగా ఉన్నవాటికి 20 లక్షలకు పైగా నష్టపరిహారం చెల్లించేలా చేశారన్నారు.ఇందులో నెలకొన్న అంతుబట్టని ఆంతర్యమేమిటో రెవెన్యూ అధికారులకు తెలియాల న్నారు. చివరకు ప్రభుత్వ డిగ్రీ కళా శాల స్థలంలో కొంతమంది భూమి ఆక్రమించినట్లు ఆన్ లైన్లో పొందు పరిచి వారికి నష్టపరిహారం ఇప్పిం చడం లో రెవిన్యూ అధికారులవాటా ఎంత ? ఈ సమస్యలపై ఉన్నతాధి కారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తం గా ఈ ఆందోళన కార్యక్రమాలు, ధర్నా లు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల సర్వేయర్ జానీ అక్రమ ఆస్తుల పైన,సంజీవరెడ్డి ఆస్తులు పై సిబిఐ విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులను వారు కోరారు.

రైతులను బీమా పేరుతో నట్టేట ముంచింది వైకాపా ప్రభుత్వమే

రైతులకు మేలు చేసేది తెలుగుదేశం ప్రభుత్వమే శాసనమండలి సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

బీమా పేరుతో వైసీపీ ప్రభుత్వం రైతులను నిండా ముంచింది అని, ఉచిత పంటల బీమాపై అన్నదా తలకు అన్యాయం చేసిన ఏకైక వ్యక్తి మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆరోపించా రు.బుధవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులను ఉచిత బీమా పేరుతో నట్టేట ముంచారని, 2019 సంవత్సరం ముందు వరకు రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో రైతులు ఉన్నారని జగన్ ముఖ్యమంత్రి కాగానే ఇన్సూరెన్స్ కంపెనీ ఏర్పాటు చేస్తానని మాట చెప్పి,అలాగే రైతులకు ఇన్సూరె న్స్ చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు.రైతుల నుంచి పెద్ద ఎత్తున ఒత్తిడి రావడంతో ఉచిత బీమా కట్టడం జరిగిందన్నారు 58 లక్షల 75 వేల మంది రైతులకు ప్రీమియం చెల్లించి కేవలం 9 లక్షల మందికే పంటల బీమా చెల్లించారన్నారు మిగతా రైతులను పంటల బీమా పేరుతో సర్వనాశనం చేశారన్నారు ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి రైతులను ఈ విధంగా మోసం చేయలేదన్నారు ఈ క్రాప్ బుకింగ్ కేవలం వైకాపా కార్యకర్తలకే చెల్లించి నారన్నారు.గత ప్రభుత్వంలో ఏ పంటకు ప్రీమియం చెల్లించారో ఇంతవరకు రైతులకు తెలియకపోవడం దుర్మార్గమన్నారు రైతులను వంచించిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అన్నారు రబీ పంటలకు భీమా పథకాన్ని ఎత్తివేసి రైతు ద్రోహిగా మిగిలారన్నారు బడ్జెట్ లో రైతులకు ప్రీమియం చెల్లిస్తానని ఆనాడు లెక్కచూపారని కానీ ఎందుకు చెల్లించలేదని ఆయన జగన్ ను సూటిగా ప్రశ్నించారు 2023 –24 సంబంధించిన ఖరీఫ్ సీజన్ కు చెల్లించాల్సిం ది గత వైకాపా ప్రభుత్వమే అని, కానీ ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు చెల్లించాలని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కాగానే గతంలో చెల్లించాల్సిన డ్రిప్పు బకాయిలు 700 కోట్లు చెల్లించకుండా రైతులను మోసం చేశారని, గత ఐదు సంవత్సరాల వైకాపా ప్రభుత్వంలో డ్రిప్పు పరికరాలు అందక రైతులను నిలువుగా నాశనం చేశారన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు ఇచ్చిన హామీల ను నెరవేరుస్తారని నవంబర్ లో జరిగే బడ్జెట్ సమావేశాలలో రైతులకు ప్రీమియం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు అలాగే రైతులకు అన్నదాత పథకం కింద 20వేల రూపా యలు చెల్లించడం జరుగుతుందన్నారు.ఈ కార్య క్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి కడప జిల్లా పార్లమెంట్ కార్యదర్శి మైసూరా రెడ్డి, ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధి తప్పక పాటించాలి

ప్రజాభూమి పులివెందుల టౌన్

శనిగలు విత్తుకునే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి రైతులను కోరారు. బుధవారం ఆమె సిబ్బందితో కలిసి రాగిమానుపల్లె, ఎర్రగుడి పల్లె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి నాగలక్ష్మి రైతులకి శనగలు విత్తుకునే ముందు కచ్చితంగా విత్తన శుద్ధి చేసుకోవడం వలన వేరు కుళ్ళు, తెగుళ్లు రాకుండా కాపాడుకోవచ్చు అని తెలియజేశారు . శనగలు విత్తుకునే ముందు విటావాక్స్ పవర్ అనే మందును ఒకటి పాయింట్ ఐదు గ్రాములు కిలో విత్తనానికి కలిపి విత్తాలని రైతులకు సూచించారు . అలాగే వేప నూనె కానుగ నూనె కలిపి పిచికారీ చేసుకోవడం వలన రసం పిలిచే పురుగులు రాకుండా నివారించుకోవచ్చు అని, పసుపుపచ్చ పల్లాలను 25 ఒక ఎకరానికి పెట్టుకోవడం వలన రసం పీల్చే పురుగులు వాటిని అతుక్కొని చాలావరకు వాటి ఉధృతిని తగ్గించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు ప్రకృతి వ్యవసాయ, రైతు సేవా కేంద్రం సిబ్బంది రూపేష్ నాయక్, హరిత,రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు

పటాకుల దుకాణాలను పరిశీలించిన ఆర్డిఓ

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కాలేజ్ సమీపంలో ఏర్పాటు చేసిన పటాకుల దుకాణాలను ఆర్డిఓ భాను శ్రీ ప్రత్యూష, తాసిల్దార్ నజీర్ అహ్మద్, ఎస్ఎఫ్ వెంకటసుబ్బయ్య లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధిక ధరలకు అమ్మకుండా ప్రజలకు సరస్యమైన ధరలకే పటాకులు అమ్మాలన్నారు. ఫైర్ ఎక్విప్మెంట్స్ ఖచ్చితంగా పాటించాలని దుకాణదారులకు సూచించారు. నీళ్ల ట్యాంకరు, నీళ్ల డ్రమ్ములు, ఇసుక బకెట్లు, కచ్చితంగా ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఫైర్ స్టేషన్కు సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని నారాయణ పాఠశాల లో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి రూపాన్ని తయారు చేసి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం కిరణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనం ఈ దీపా వళి వేడుకల్ని ఎందుకు జరుకుంటాం, దీపావళి పండుగ గురించి వివరించి ఇకనుండి మనం పొల్యూషన్ రహిత దీపావళి వేడుకల్ని నిర్వహిం చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ హరిత మాట్లాడుతూ అమ్మవారు నరకాసురుడు అనే రాక్షసున్ని సంహారం చేసిన సందర్భంగా ఈ దీపావళి వేడుకలు చేసుకుంటు న్నాం అన్నారు.కానీ మనం కాల్చే పటాసుల వలన వాతావరణం కాలుష్యం అవుతుంది కాబట్టి మన ముందు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే పొల్యూ షన్ తగ్గించాలని ఆకాక్షించారు. అలాగే ప్రతి ఒక్కరూ ఈ దీపావళి కి ఒక మొక్కను నాటాలని కోరారు. ఇలా చేయడం వలన కొంత వరకు అయిన కాలుష్యాన్ని నివరించొచ్చు అని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దీపాలు వెలిగించి అమ్మవారి ఆశీస్సులు పొంది, కాలుష్యాన్ని తమ వంతు అరికడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

సూర్య ఇంటెన్స్ అవతార్..

తమిళ హీరో సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో రూపొందుతోన్న 'సూర్య44'(వర్కింగ్ టైటిల్) చిత్రం షూటింగ్ పూర్తి చేసుకున్నది. సూర్య పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఈ సినిమా గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. సూర్య ఫ్రెంచ్ గడ్డంతో, ఇంటెన్స్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ఇది మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ అని ఈ గ్లింప్స్ చెబుతున్నది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నవి. త్వరలో ప్రమోషన్స్ ప్రారంభిస్తామని మేకర్స్ తెలిపారు. సూర్య, జ్యోతిక ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మాస్ ఎంటర్టైనర్‌లో పూజా హెగ్డే కథానాయిక. జయరామ్, కరుణాకరన్, జోజు జార్జ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: శ్రేయాస్ కృష్ణ, సంగీతం: సంతోష్ నారాయణన్, సహనిర్మాతలు: రాజశేఖర్ కర్పూర సుందరపాండియన్, కార్తికేయ సంతానం, నిర్మాణం: 2డి ఎంటర్టైన్మెంట్స్.

అమ్మ దాన్ని డీయాక్టివేట్ చేసింది

'కంట్రోల్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బాలీవుడ్ భామ అనన్య పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో నటిగా తన మనసులోని కోరికలను బయటపెట్టింది అనన్య. 'కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకూ చాలా జానర్లలో నటించాను. కానీ రొమాంటిక్ సినిమాలు, హారర్ సినిమాలు, బయోపిక్‌లు ఇప్పటివరకూ చేయలేదు. ఆ తరహా కథలు వస్తే మాత్రం వదులుకోను. అలాగే.. కరణ్‌జోహార్ 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ' సినిమాలో ఓ చిన్న పాత్ర చేశాను. అలా కాకుండా ఆయన దర్శకత్వంలో పూర్తిస్థాయి హీరోయిన్‌గా నటించాలని ఉంది. బాలీవుడ్‌లో నాకిష్టమైన డైరెక్టర్ సంజయ్‌లీలా బన్సాలీ. ఆయన సినిమాలో ఛాన్స్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా. మరి ఈ కోరికలన్నీ ఎప్పటికి తీరతాయో చూడాలి. ప్రస్తుతానికైతే కెరీర్ పరంగా బిజీగా ఉన్నా.' అని చెప్పింది అనన్య. ఇంకా తన సోషల్ మీడియా అకౌంట్ గురించి కూడా మాట్లాడుతూ 'చిన్నప్పుడు ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేస్తే మా అమ్మ దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18ఏండ్లు నిండాక మళ్లీ సోషల్‌మీడియాలోకి వచ్చాను. సమయం దొరికినప్పుడు సోషల్ మీడియా ద్వారా అభిమానులతో అభిప్రాయాలు పంచుకుంటూ ఉంటా.' అని చెప్పింది

పరశురామ్ దర్శకత్వంలో?

టిల్లూ ఫ్రాంచైజీతో ఒక్కసారిగా స్టార్ హీరోల జాబితాలో చేరిపోయాడు సిద్ధూ జొన్నలగడ్డ. ముఖ్యంగా 'టిల్లూ స్క్వేర్' చిత్రంతో వందకోట్ల హీరోగా అవతరించాడు తను. ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ సినిమాతోపాటు నీరజ కోన దర్శకత్వంలో 'తెలుసుకదా' అనే సినిమా చేస్తున్నాడు సిద్ధు.వీటి తర్వాత 'టిల్లూ క్యూబ్' కూడా ఉంటుందని ఆయన ఇండైరెక్ట్‌గా మీడియాకు హింట్ కూడా ఇచ్చారు. ఇదిలావుంటే.. సిద్ధూ కథానాయకుడిగా ఓ క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కనున్నట్టు ఫిల్మ్ సర్కిల్స్‌లో వార్త బలంగా వినిపిస్తున్నది. ఈ సినిమాకు పరశురామ్ దర్శకత్వం వహిస్తారట. దిల్‌రాజు బ్యానర్‌లో ఈ సినిమా రూపొందే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. సిద్దుతో ఓ సినిమా చేస్తానని దిల్‌రాజు ఇప్పటికే ప్రకటించి ఉన్నారు. ఆ సినిమా ఇదేనని టాక్. ప్రస్తుతం సిద్ధు చేస్తున్న రెండు సినిమాల షూటింగులు పూర్తయ్యాక, ఈ సినిమా సెట్స్‌కి వెళ్తుందట. ఈ సినిమా తర్వాత 'టిల్లూ క్యూబ్' ఉంటుందని తెలుస్తున్నది.

మనసారా నవ్వించే సినిమా

'సుహాస్ ఒకప్పుడు మీలో ఒకడు. ఇప్పుడు ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఎదిగాడు. యంగ్‌స్టర్స్ పని చేసిన ఈ సినిమా పెద్ద హిట్ కాబోతున్నది. మనసారా నవ్వుకునేలా సినిమా ఉంటుంది.' అని దిల్‌రాజు అన్నారు. దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై శిరీష్ సమర్పణలో సుహాస్, సంగీర్తన జంటగా రూపొందిన చిత్రం 'జనక అయితే గనక'. సందీప్‌రెడ్డి బండ్ల దర్శకుడు. హర్షిత్‌రెడ్డి, హన్షితరెడ్డి నిర్మాతలు. ఈ నెల 12న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మచిలీపట్నంలో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దిల్‌రాజు మాట్లాడారు. ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. అవకాశం ఇచ్చిన దిల్‌రాజుకూ, హీరో సుహాస్‌కు దర్శకుడు సందీప్‌రెడ్డి బండ్ల కృతజ్ఞతలు తెలిపారు. 'ఈ సినిమాపై నమ్మకంతో డిస్ట్రిబ్యూటర్‌గా మారాను. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూట్ చేస్తున్నా. ఇంతమంచి సినిమాలో, అద్భుతమైన పాత్ర ఇచ్చి పోత్సహించిన దర్శక,నిర్మాతలకు థ్యాంక్స్.' అని సుహాస్ చెప్పారు. ఇంకా కథానాయిక సంగీర్తన కూడా మాట్లాడారు.

మనందరి సూపర్‌హీరో నాన్న!

'ఈ సినిమాలోని ప్రతీ సన్నివేశం సహజంగా అనిపిస్తుంది. కథ మొత్తం ఫాదర్ సెంటిమెంట్‌తో ముడిపడి ఉంటుంది. నా కెరీర్‌లో బాగా సంతృప్తినిచ్చిన చిత్రమిది' అన్నారు సుధీర్ బాబు. ఆయన హీరోగా అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో సునీల్ బలుసు నిర్మించిన 'మా నాన్న సూపర్‌హీరో' చిత్రం ఈ నెల 11న విడుదలకానుంది. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధీర్‌బాబు మాట్లాడుతూ 'కన్న తండ్రి, పెంపుడు తండ్రి, ఒక కొడుకు చుట్టూ భావోద్వేగభరితంగా నడిచే కథ ఇది. యూనివర్సల్ పాయింట్ కాబట్టి అందరికి కనెక్ట్ అవుతుంది. మానవ సంబంధాల్లోని గాఢతను ఆవిష్కరిస్తుంది. మనందరి జీవితాల్లో సూపర్ హీరో నాన్నే. ఈ కథలో హీరో తండ్రిని ఎంతగానో ప్రేమిస్తుంటాడు. అతనే సర్వస్వంగా బతుకుతుంటాడు. ఈ క్రమంలో అతని జీవిత ప్రయాణం ఎలా సాగిందన్నది కథలో ఆసక్తిని పంచుతుంది. ఈ సినిమాలోని ఎమోషన్స్ ప్రతి ఒక్కరిని కదిలిస్తాయి' అన్నారు. మహేష్‌బాబు ఈ సినిమా టీజర్ చూసి ఎంతగానో ప్రశంసించారని, హార్ట్‌టచింగ్‌గా ఉందన్నారని సుధీర్‌బాబు తెలిపారు.మనసుకు నచ్చిన కథలతో సినిమాలు చేస్తున్నానని, ప్రస్తుతం 'జటాధరా' షూటింగ్ జరుగుతున్నదని, రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ఓ సినిమా ఉంటుందని సుధీర్‌బాబు పేర్కొన్నారు.

ఎర్రగుడి నేపథ్యంలో..

మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఆదిపర్వం'. సంజీవ్ మేగోటి దర్శకుడు. ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం మంచు లక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ '1974-90 మధ్యకాలంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాం. ఎర్రగుడి నేపథ్యంలో దైవానికి, దుష్టశక్తికి మధ్య జరిగే యుద్ధమే ఈ సినిమా. గ్రాఫిక్స్ ప్రధానాకర్షణగా నిలుస్తాయి. మంచు లక్ష్మి పాత్ర సరికొత్త పంథాలో ఉంటుంది' అన్నారు. ఆదిత్య ఓం, ఎస్తేర్, సుహాసిని, శ్రీజిత ఘోష్, శివ కంఠమనేని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: అన్వికా ఆర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్, రచన-దర్శకత్వం: సంజీవ్ మేగోటి.

హే రంగులే..

శివకార్తీకేయన్, సాయిపల్లవి జంటగా నటిస్తున్న చిత్రం 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకుడు. కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్ నిర్మాతలు. ఈ సినిమాలోని 'హే రంగులే..' అనే గీతాన్ని సోమవారం హీరో నితిన్ విడుదల చేశారు. జీవీ ప్రకాష్ స్వరపరచిన ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. అనురాగ్ కులకర్ణి, రమ్య బెహరా ఆలపించారు. ఈ పాటలో నాయకనాయికల మధ్య ఉన్న ప్రణయబంధాన్ని, వారి జీవిత ప్రయాణాన్ని ఆవిష్కరించారు. విజువల్స్ కట్టిపడేసేలా ఉన్నాయి. 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్' అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ అధ్యాయం ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. దేశభక్తి, ప్రేమ, త్యాగం అంశాల నేపథ్యంలో ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే చిత్రమిదని, దీపావళి సందర్భంగా ఈ నెల 31న విడుదల చేయబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రాన్ని శ్రేష్ఠ్ మూవీస్ పతాకంపై సుధాకర్ రెడ్డి, నిఖితా రెడ్డి విడుదల చేస్తున్నారు.

నిలువెల్లా పూనకమై ఆడు..

కిరణ్ అబ్బవరం నటిస్తున్న పీరియాడిక్ థ్రిల్లర్ 'క'. నయన్ సారిక, తన్వీరామ్ హీరోయిన్లు. చింతా గోపాలకృష్ణారెడ్డి నిర్మాత. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌ని సుజీత్, సందీప్ కలిసి దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాణం తుదిదశకు చేరుకుంది. త్వరలోనే తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలో సినిమా విడుదల కానుంది. ఈ సినిమా మలయాళ వెర్షన్‌ని హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిల్మ్స్ సంస్థ ద్వారా విడుదల చేయబోతుండటం విశేషం. సోమవారం ఈ సినిమా నుంచి జాతర నేపథ్యంలో సాగే మాస్ పాటను మేకర్స్ విడుదల చేశారు. ' ఆడు ఆడు ఆడు ఆడు నిలువెల్లా పునకమై ఆడు..' అంటూ సాగే ఈ పాటను సనాపాటి భరద్వాజ్ రాయగా, సామ్ సీఎస్ స్వరపరచి, దివాకర్, అభిషేక్ ఏఆర్‌తో కలిసి ఆలపించారు. పొలాకి విజయ్ కొరియోగ్రఫీ అందించారు. ఈ పాటలో కిరణ్ అబ్బవరం స్టెప్పులు హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు. కథానాయికలు తన్వీరామ్, నయన్ సారిక కూడా ఈ పాటలో నర్తించారని, ఈ పాటతో థియేటర్లన్నీ జాతరని తలపిస్తాయని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: విశ్వాస్ డానియేల్, సతీష్‌రెడ్డి మాసం, సమర్పణ: చింతా వరలక్ష్మి, నిర్మాణం: శ్రీచక్రాస్ ఎంటర్టైన్మెంట్స్.

వాస్తవ ఘటనల యుఫోరియా

గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రం 'యుఫోరియా'. విష్ణుష, లిఖిత, పృథ్వీ, శ్రీనిక ప్రధాన తారాగణం. భూమిక ముఖ్య పాత్రను పోషించింది. నీలిమ గుణ నిర్మాత. సోమవారం ఈ సినిమా గ్లింప్స్‌ను నిర్మాతలు దిల్‌రాజు, కె.ఎల్.దామోదరప్రసాద్ రిలీజ్ చేశారు. నేటి యువతకు కనెక్ట్ అయ్యేలా గ్లింప్స్ అదిరిపోయిందని దిల్‌రాజు అన్నారు. గుణశేఖర్ మాట్లాడుతూ 'అంతా కొత్తవారితో ఈ సినిమా తీశా. రెండు సంఘటనలు నన్ను బాగా కదలించాయి. వాటి ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. అలాంటి ఘటనలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటి ట్రెండ్ తగినట్లుగా కథ నడుస్తుంది. ప్రతీ సన్నివేశం రియలిస్టిక్‌గా ఉంటుంది. నేటి యువతకు, వారి పేరెంట్స్‌కు మధ్య జరిగే సంఘర్షణ నేపథ్యంలో కథ నడుస్తుంది' అన్నారు. థియేటర్ ఆర్టిస్టుల్ని ఈ సినిమా కోసం తీసుకున్నామని నిర్మాత నీలిమ గుణ పేర్కొంది.



రామాయణ స్ఫూర్తితో 'సింగమ్ ఎగైన్'



బాలీవుడ్ కాప్ యాక్షన్ 'సింగమ్' ఫ్రాంచైజీకి దేశవ్యాప్తంగా మంచి ఫాలోయింగ్ ఉంది. ఈ సిరీస్ నుంచి వస్తున్న తాజా చిత్రం 'సింగమ్ ఎగైన్'. రోహిత్‌శెట్టి దర్శకత్వంలో అజయ్ దేవ్‌గణ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో అక్షయ్‌కుమార్, రణ్‌వీర్‌సింగ్, టైగర్‌ష్రాఫ్, దీపికా పడుకోన్, కరీనాకపూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. నవంబర్ 1న విడుదలకానుంది. సోమవారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. భారీ ఛేజింగ్, యాక్షన్ హంగులతో ట్రైలర్ ఆద్యంతం రోమాంచితంగా సాగింది. ఈ యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌లో అజయ్‌దేవ్‌గణ్ పోలీసాఫీసర్ బాజీరావ్ సింగమ్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. అర్జున్ కపూర్ ప్రతి నాయకుడు డేంజర్ లంకగా కనిపించారు. రామాయణం స్ఫూర్తితో ఈ ఫ్రాంచైజీలోని రణ్‌వీర్‌సింగ్ , టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్ పాత్రలను డిజైన్ చేసిన విధానం ఆకట్టుకుంది. లేడీ సింగమ్ పాత్రలో దీపికా పడుకోన్ కనిపించింది. ఇప్పటికే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

పొట్టేల్ నేపథ్యంలో

యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ చేస్తున్న చిత్రం 'పొట్టేల్'. సాహిత్ మోత్కూరి దర్శకుడు. నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్‌కుమార్ సడిగె నిర్మాతలు. ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈ విషయాన్ని సోమవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా రిలీజ్‌డేట్ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో యువచంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, వారితోపాటు ఓ పాప ఉన్నారు. మరో పార్ట్‌లో హీరోని గ్రామస్తులు వెంబడిస్తున్నట్టు కనిపిస్తున్నది. మొత్తంగా కథలోని ఉద్వేగాన్ని పోస్టర్ ఆవిష్కరించిందని చెప్పొచ్చు. అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మోనిష్ భూపతిరాజు, సంగీతం: శేఖర్ చంద్ర, నిర్మాణం: నిసా ఎంటర్టైన్మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్.

విద్యార్థులు మంచి నడవడిక, సామాజిక అభివృద్ధి కొరకు పాటుపడాలి

హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు ఎం వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పురుషోత్తం

హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ఒంటిమిట్ట ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజంపేట నందు బుధ వారం నాడు హెల్పింగ్ హాండ్స్ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం అధ్యక్షత వహించి తన ప్రారంభ ఉపన్యాసంలో విద్యార్థులందరూ పొగాకు ఇతర మత్తుమందులకు దూరంగా ఉండాలని సూచించారు. హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు ఎం వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి నడవడికతో సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఎస్ అబ్దుల్లా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత అవకాశాలను పొంది వారి తల్లిదండ్రులకు సంతోషము కలిగించవలసిందిగా కోరారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకట నరసయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజం లోని చెడు అలవాట్లు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి శివాజీ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుత సమాజంలోని మంచి చెడులను ఉదాహ రణలతో వివరించారు.కార్యక్రమంలో రాజంపేట అర్బన్ ఎస్ఐ ప్రసాద్ రెడ్డి మాట్లా డుతూ డ్రగ్స్ వినియోగం వల్ల ఎలాంటి ప్రయోజనము లేదని అవి అన్ని విధాల మానవ ఆరో గ్యానికి సమాజానికి హాని చేస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ విజయ భాస్కర్,శివయ్య, రమేష్, అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉమ్మడి వనరులను అభివృద్ధి ద్వారా కలుషితం లేని వాతావరణాన్ని చూడొచ్చు

ప్రజాభూమి ,మైదుకూరు మైదుకూరు మండల స్థాయి ఉమ్మడి వనరుల అభివృద్ధి సమితి సమా వేశము ఉపాధి హామీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి 35 గ్రామాలకు సంబంధిం చిన ప్రతినిధులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ జిల్లా క్లస్టర్ కోఆర్డినేటర్ జి. లావణ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉమ్మడి వనరులు రెవిన్యూ కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, మొదలుగునవి వీటిని అభివృద్ధి చేయడం ద్వారా కలుషితం లేని వాతావరణాన్ని చూడొచ్చు, ఏపుగా ఉన్నటువంటి కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దగ్గర మొక్కలు నాటించడం వలన చిన్నగా చెరువులోకి వచ్చి చేరుతాయి ఇలా వచ్చిన నీరు మనము వివిధ రకాల అవసరాలకు వినియోగించుకోవచ్చు. వాతావరణ కాలుష్యన్ని తగ్గించవచ్చు. అనంతరం ఉపాధి హామీ ఏపీఓ ఎం.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా పనులు గుర్తించేటప్పుడు గ్రామ ప్రతినిధుల పాల్గొనాలని ఆయన తెలిపారు. అలాగే ఈసి ప్రతాప్ మాట్లాడుతూ ఉపాధి పనులు ద్వారా లబ్ధి పొందుటకు ప్రతి గ్రామ ప్రజలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెలుగు ఏపిఎం జయరాజు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అని అన్నారు. ఎంజిఎన్ఆర్ఈజి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బొడ్డే సుబ్బానాయుడు చిత్రపటానికి ఘన నివాళి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి (పెద్దబాబు)

ప్రజాభూమి ఒంటిమిట్ట: మండల పరిధిలోని చింతరాశి పల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఒంటి మిట్ట కోదండ రామాలయ చైర్మన్ కీర్తిశేషులు బొడ్డే సుబ్బా నాయుడు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు బుధవారం నాడు చింతరాజుపల్లి గ్రామంలోని అతని స్వగృహంలో దశ దినకర్మలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి కీర్తిశేషులు బొడ్డే సుబ్బానాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నందలూరు మండల మాజీ ఎంపీపీ లక్ష్మీనరసయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు చుక్క కొండయ్య, మండెం నాగరాజు, ఇరువురి మురళి,తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలి

ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మళ్ళీశ్వరి

ప్రజాభూమి పులివెందుల టౌన్ సమాజసేవలో యువత భాగస్వాములు కావాలని ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ మల్లీశ్వరి,నెహ్రూ యువ కేంద్ర యువ అధికారి మణికంఠ లు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో భారత ప్రభుత్వము యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం,స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో దివాలి విత్ మై భారత్ అనే కార్యక్రమం లో భాగంగా 3వ రోజు రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో వ్యాధులతో పోరాడుతున్న రోగులకు సహాయం చేయడం మన అదృష్టం అని యువత ఇలాంటి సేవలు చేసి దేశం గర్వపడేలా చేయాలి అని అన్నారు. వాలంటీర్ ఇంటెన్షిప్ కార్యక్రమాలపై మై భారత్ అనే పోర్టల్ యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ ప్రారంభించడం జరిగింది అని ఆ సేవలను ప్రతి యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఓపి మరియు ఐపీ సేవలపై అవగాహన మరియు ఆయా సేవల గురించి యువతకు తెలియ జేస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల మరియు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ల జాతీయ సేవా కార్యకర్తలకు ఆసుపత్రి లోని రోగులకు వివిధ రకములైన సేవలను అందించారు. అనంతరం ఆసుపత్రి లోని రోగులకు విద్యార్థిని విద్యార్థుల చేతులమీదుగా పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నవీన్,ఆయా కళాశాల ల జాతీయ సేవా పథకం అధికారులు జయమ్మ, నివేదిత, శ్రీనిత, రాజశేఖర్, శ్రీనివాస్, బాలనారాయణ, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ లు సుబ్బయ్య, అరవింద్, హాండ్స్ ఫర్ యూ సుబ్బారావు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అపార్ ఐడి జనరేషన్ పై అవగాహన

- అకడమిక్ రికార్డులను ఎక్కడి నుంచైనా తెలుసుకోవచ్చు

- జిల్లా విద్యాశాఖ అధికారిణి మీనాక్షి

ప్రజాభూమి, వేంపల్లె విద్యాపురోగతిని ట్రాక్ చేసేందుకు, విధ్యార్థుల అభ్యసనలో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జాతీయ విద్యా విధానం ద్వారా ఒకటే దేశ –ఒకటే ఐడిలో భాగంగా తీసుకొచ్చిన అపార్ ఐడి జనరేషన్ పై అవగాహన నిర్వహించారు. బుధవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారిణి మీనాక్షి, హెడ్ మాస్టర్లు, హెడ్ టీచర్లకు అపార్ ఐడి జనరేషన్ గురించి వివరించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఆటోమేటేడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) ఐడి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధ్యార్థులు తమ అకడమిక్ రికార్డులను ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా తెలుసుకోవచ్చన్నారు. ఈ ఐడి పై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఐడిలో విధ్యార్థి పేరు, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు వివరాలను సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు జాఫర్ సాదీక్, స్టాలిన్ ఐజాక్, ఆయా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఎమ్ఆర్సీ సిబ్బంది, ప్రైవేటు పాఠశాలల కరెస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ స్కిల్ ప్రోగ్రాం పై అవగాహన

ప్రజాభూమి, లింగాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ఇప్పట్ల స్కూల్ విద్యార్థులకు ప్రత్యక్షంగా బోధించిన అనుభవాలతో ఉత్తమ అభ్యసనను అందించవచ్చునని పాఠశాల ప్రిన్సిపాల్ బి. సత్యవతమ్మ మరియు వైస్ ప్రిన్సిపాల్ టి. లక్ష్మీనరసమ్మ పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీ లెర్నెట్ స్కిల్స్ ఫర్ లైఫ్ వారి సహకారంతో పాఠశాల విద్యార్థులను పులివెందులలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీకి తీసుకువెళ్లి అక్కడ కంప్యూటర్ స్కిల్స్ ప్రోగ్రాం ల పైన శిక్షణ నైపుణ్య తరగతులను కే. చంద్రశేఖర్ స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వృత్తి విద్య పైన అవగాహన కల్పించేందుకు ఇండస్ట్రియల్ ఫీల్డ్ ట్రిప్పుకు తీసుకెళ్లినట్టు తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా బోధన చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుందని చెప్పారు. ఐటి ఒకేషనల్ టీచర్ బి. పార్వతి ఎలక్ట్రానిక్స్ ఒకేషనల్ టీచర్ కె. కవిత అండ్ హెచ్ ఎస్ టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు

అమ్మవారిశాలలో ఘనంగా ధన త్రయోదశి

ప్రజాభూమి, వేంపల్లె వేంపల్లెలో 119 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధన త్రయోదశి పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అభిషేకం, కుంకుమార్చన, మంత్రపుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. సాయంకాలం ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లక్ష్మీ పార్వతి సరస్వతి ముగ్గురమ్మల రూపమైన శ్రీ వాసవి మాతకు ఆర్యవైశ్య మహిళలు 108 రకాల పిండి వంటలు నైవేద్యంగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారన్నామని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ తెలిపారు.అలాగే మహిళలచే కుబేర లక్ష్మీ అష్టోత్తర కుంకుమ పూజ కూడా నిర్వహించామన్నారు. కుంకుమ పూజ అనంతరం అష్టలక్ష్మి స్తోత్రం, కనకధారా స్తోత్రం పారాయణ చేశారు. రెండు రూపాయల నాణెములతో మన వాసవి కన్యకా పరమేశ్వరి పాదపద్మములకు అభిషేకం చేశారు.భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైష్ణవి స్కూల్లో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

ప్రజాభూమి పొరుమామిళ్ళ: పోరుమామిళ్ళ పట్టణంలోని శ్రీ వైష్ణవి సి.బి.యస్.ఇ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్.వి రామకృష్ణ మాట్లాడుతూ దీపావళి అనేది భారతీయుల పండుగ. ఈ పండుగ పిల్లలకు ఎంతో ఆనందాన్ని కలిగించే పండుగఅన్నారు. శ్రీ కృష్ణుని సమక్షంలో సత్యభామ నరకాసురుడు అనే రాక్షసున్ని చంపిన రోజు నరక చతుర్దశిగా జరుపుకుంటారు. ఆతరువాత రోజు దీపావళి పండుగను జరుపుకుంటారన్నారు. అలాగే లక్ష్మీదేవి పూజ చేస్తారని తెలిపారు.ప్రధానో ప్రాధ్యాయురాలు ఆర్. కళ్యాణి మాట్లాడుతూ ఈ పండుగ ను టపాసులతో కన్నా దీపాలతో వెలిగిస్తే బాగుంటుందని, టపాసులు కాలుష్యం చేస్తే దీపాలు మన ఇంట ఆవరణంలోని ప్రాణాంతక సూక్ష్మ క్రిములను నాశనం చేసి మన జీవితాలలో వెలుగు నింపుతాయన్నారు. టపాసులు కాల్చేటపుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పాఠశాల ఇన్చార్జ్ కేశవ రాయుడు మరియు నమిత అలాగే ఉపాధ్యాయులు విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించి, నరకాసురుడి బొమ్మను దహనం చేసి దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు.

ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి.. .వేముల ఎంపీపీ

ప్రజాభూమి,వేముల వేముల మండలం లోని ప్రతి ఒక్కరి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి అని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ తెలిపారు. దీపావళి పురస్కరించుకొని వేముల మండలం లోని ప్రజలకు అధికారులకు అనధికారులకు వైఎస్ఆర్సీపీ నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు దీపావళి పండగ శుభాకాంక్షలను బుధవారం సాయంకాలం వారు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అని అన్నారు. మండల ప్రజలందరికీ సకల శు భాలు సంపదలు సౌభాగ్యాలు విజయాలు కలగాలి అని అన్నారు. మండల ప్రజల అందరి జీవితాలు శోభాయ మానంగా వెలుగొందాలని ప్రతి ఒక్కరి ఇంటిలో ఆనంద కాంతులు విరాజిల్లాలి అని వారు కోరారు.

తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల తెలుగు ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమా నంగా వెలుగొందాలని,ప్రతి ఇంటా ఆనంద కాంతు లు విరాజిల్లాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు.

ఆకట్టుకున్న వివిధ సాంస్కృతిక నృత్యాలు

- దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలి

- కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. బుధవారం పాఠశాల ఆవరణలో ముందస్తు దీపావళి పండుగ వేడుకలు నిర్వహించారు. విధ్యార్థులు వివిధ నృత్య ప్రదర్శనలు, ప్రసంగాలు చేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలన్న సందేశంతో టపాసుల ఉపయోగం పై కలిగే ఆరోగ్య, పర్యావరణ హాని గురించి వివరించారు. పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తాయన్నారు. అలాగే దీపావళి పండుగను తమ కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని, కాలుష్య రహిత దీపావళి వేడుకలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనాధవృద్ధులకు అన్నదానం

- ఘనంగా సర్పంచ్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె పట్టణపరిధిలోని పాత గండిరోడ్డులో ఉన్న మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాధవృద్ధులకు అన్నదానం చేశారు. బుధవారం స్థానిక సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు జన్మదిన వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. అన్నదానంతో పాటు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. తమ అభిమాన నాయకుడు, వేంపల్లె పంచాయతీతో పాటు మండల అభివృద్ధికి విశేష సేవలు అందిస్తూ, కార్యకర్తలకు తోడ్పాటుగా, అండగా నిలుస్తున్న వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు జన్మదిన వేడుకలను అనాధల మధ్య నిర్వహించడం సంతోషకరమన్నారు. ఎల్లవేళలా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. అలాగే స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అనాధవృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు ఆర్.వేణుగోపాల్, ఆదికసిరెడ్డి, అభిమానులు పుల్లయ్యతోట నాగేష్, ప్రసాద్ రెడ్డి, శంకర్ రెడ్డి, నాగేంద్ర, షాకీర్, సునీల్, దివాకర్, భూషణ్, ఆది, రామకృష్ణ, హరి, శివ, లోకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

- ప్రిన్సిపాల్ సి. యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాను సారంగా స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యోగాం జనేయులు మాట్లాడుతూ జాతీయ సమైక్యత దేశం యొక్క స్థిరత్వాన్ని కాపాడుటలో, దేశం అభివృద్ధి చెందుటలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని తెలియజేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర మాట్లాడుతూ మత సామరస్యాన్ని పెంపొందించుటలో, ప్రాంతీయత, భాషావాదం మొదలైన వాటికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేయుటకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఎన్ఎస్–ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ జాతి సమైక్యత కోసం తన శక్తి సామర్థ్యాలను ధార పోసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహనీయుల అడుగుజాడల్లో మనము కూడా నడచి దేశ ప్రగతికి బాటలు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే సతీష్ డాక్టర్ ఎం.శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సి.మల్లేశ్వరమ్మ, డాక్టర్ ఎల్ నాగలక్ష్మి దేవి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు , విద్యార్థులు పాల్గొన్నారు. విభిన్న పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగినది.

పంపనూరులో అంగన్ వాడీ కేంద్రం ప్రారంభం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము

ఆత్మకూరు మండలం పంప నూరు గ్రామంలో నూతన అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ప్రారంభించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు రాప్తాడు ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకులు పరిటాల శ్రీరామ్, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచూ ఫెర్రర్, ఐసిడిఎస్ పీడీ డా.బిఎన్. శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తనయులు, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్, తదితరులు అంగన్ వాడి కేంద్రంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఆర్డిటి సంస్థ రూ.21 లక్షల నిధులతో పంపనూరు గ్రామంలో అంగన్ వాడీ కేంద్రాన్ని నిర్మించారన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భవతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్ వాడీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డిపిఓ నాగరాజునాయుడు, డిఎల్డిఓ లలితా బాయి, సర్పంచ్ ఎర్రిస్వామి, సిడిపిఓ ధనలక్ష్మి, సూపర్వైజర్లు లావణ్య, శ్రీవాణి, ఐసిడిఎస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై రెవెన్యూ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజా భూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షి రెవెన్యూ కార్యాలయం ముందు వివిధ విద్యార్థి సమస్యల పరిష్కారంపై ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబా వారి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిగ్రీ, బి ఫార్మసీ, ఇంజనీరింగ్ వంటి కోర్సులకు నేటి వరకు పెండింగ్ లో ఉన్న ఫీ రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీరీఎంబర్స్మెంట్ రాష్ట్రవ్యాప్తంగా 3480 కోట్ల రూపాయలు పెండింగులో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీరియంబర్స్మెంట్ అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను నెలకు 3 వేలకు పెంచాలని సూచించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి నాయుడుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు నందీష్ ,శేషు ,దేవేంద్ర ,నితిన్, యోగి ,బాలాజీ, నరేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలలో ఎన్.ఎస్.పి.ఆర్. విద్యార్థినుల ప్రతిభ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో జిల్లా స్థాయిలో ఎన్ ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ప్రిన్సిపాల్ ప్రశంసించారు. కళాశాలలో బీకాం (కంప్యూటర్ అప్లికేషన్) ప్రథమ సంవత్సరం చదువుతున్నవ . మదీహా, యస్. సిరివల్లి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా కొనసాగుతూ ఇటీవల పోలీస్ శాఖ నిర్వహించిన వక్తృత్వపు, వ్యాసరచన పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం కళాశాలకే గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. కళాశాల కీర్తి ప్రతిష్టలు పెంపొందడానికి, కళాశాల స్థాయిని ఉన్నత స్థానానికి తీసుకెళ్లడానికి విద్యార్థులంతా కృషి సల్పాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశులు, అధ్యాపకులుడా. ఈ.శ్రీధర్, డా. ఎస్.శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి నరసింహులు, సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

ఆరోగ్యశ్రీ వ్యయ పరిధి రూ.25 లక్షలను అమలు చేయాలి

-అనంతపురంలో ఎయిమ్స్ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి
- వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి

ప్రజాభూమి, అనంతపురము

ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం రూ.25 లక్షలకు పెంచిన ఆరోగ్యశ్రీ పరిధిని కొనసాగించాలని వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వై.రాజ శేఖర్ రెడ్డి మాట్లాడారు. పేద ప్రజల కోసం వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ ప్రవేశ పెట్టి పేదవారికి, సామాన్యులకు ఆరోగ్య భరోసా నింపాడని, దాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా రూ.25 లక్షలకు పెంచి మరింత లబ్ది చేకూర్చారని అన్నారు. అలాగే, ఆరోగ్యపరంగా పేదలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రోగాల సంఖ్యను కూడా ఎంతో పెంచారని, కొత్త 108, 104 వాహనాలను కొనుగోలు చేసి నూతన ఆసుపత్రులను నిర్మించారని గుర్తు చేశారు. అంతేకాకుండా, రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు కట్టి వైద్య రంగానికి తిరుగులేని అభివృద్ధి చేశారని, 20,500 విలేజ్ క్లినిక్లకు 550 అర్బన్ హెల్త్ సెంటర్లు నిర్మించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటన్నింటిని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 లక్షలకు కుదించడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, సుబ్బు, ఆచారి, జ్ఞానేశ్వర్ రెడ్డి, దేవేంద్ర వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో జాతీయస్థాయికి పదిమంది ఎంపిక

ప్రజా భూమి, లేపాక్షి:

మండల కేంద్రానికి సమీపంలోని జవహర్ నవోదయ విద్యాలయ లో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు బుధవారం ముగిసాయి. ఈ పోటీల్లో రాష్ట్రస్థాయిలో 13 జిల్లాల నుండి 130 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 14 చెస్ ఛాంపియన్షిప్ పోటీల్లో బాలికల నుండి ఐదుగురు బాలురనుండి ఐదుగురు జాతీయస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. వివరాల్లోకి వెళితే...ఈ టోర్నమెంట్ ను రెండు విభాగాలుగా విభజించారు. మొదటి విభాగంలో అండర్ 14 బాలల విభాగంలో నెల్లూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. కృష్ణాజిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. పశ్చిమగోదావరి జిల్లా మూడో స్థానాన్ని సాధించింది. అలాగే బాలికల విభాగంలో విశాఖపట్నం మొదటి స్థానంలోనూ, అనంతపురం జిల్లా రెండవ స్థానంలోనూ, పశ్చిమగోదావరి జిల్లా మూడో స్థానంలోనూ నిలిచాయి. ద్వితీయ విభాగంలో వ్యక్తిగత చెస్ పోటీలు జరిగాయి. బాలికల విభాగంలో చిత్తూరు జిల్లాకు చెందిన త్రిపురాంబిక ప్రథమ స్థానంలో నిలవగా, గుంటూరు జిల్లాకు చెందిన తేజ అనూష ద్వితీయ స్థానంలోనూ, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన బబ్లీ బాల తృతీయ స్థానంలోనూ, విశాఖపట్నం జిల్లాకు చెందిన శ్రావ్య శ్రీ నాలుగవ స్థానంలోనూ, కడప జిల్లాకు చెందిన లాస్య శ్రీ 5వ స్థానంలోనూ నిలిచింది. అదేవిధంగా బాలుర విభాగంలో కృష్ణా జిల్లాకు చెందిన కొల్లాభవన్ మొదటి స్థానంలోనూ, గుంటూరు జిల్లాకు చెందిన హరి సూర్యనారాయణ రెండవ స్థానంలోనూ, నెల్లూరు జిల్లాకు చెందిన మితిలేష్ మూడవ స్థానంలోనూ, అనంతపురం జిల్లాకు చెందిన నితీష్ నాలుగో స్థానంలోనూ,

తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సాత్విక్ ఐదో స్థానంలోనూ నిలిచారు. పై పదిమంది జాతీయస్థాయి చదరంగం పోటీలకు ఎంపికైనట్లు జిల్లా కార్యదర్శి మురార్జీ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన చదరంగం క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. అనంతరం జాతీయస్థాయికి ఎంపికైన చదరంగం క్రీడాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటో లను అంద జేశారు.ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ నాగరాజు, జిల్లా కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, జాతీయ ఆర్బిటర్ ఉదయ్ కుమార్ నాయుడు, పరిశీలకులు ఉమేష్ కృష్ణ, డిప్యూటీ ఆర్బిటర్ ఆదిరత్నకుమార్, కోఆర్డినేటర్ శివ కృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి సురేష్ బాబులతోపాటు వివిధ పాఠశాలలకు చెందినవ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైకాపా నేతల అక్రమ కట్టడాలు కూల్చివేస్తాం: కౌన్సిలర్ మల్లికార్జున

ప్రజాభూమి, తాడిపత్రి



పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను 15 రోజుల తరువాత కూల్చి వేస్తామని కౌన్సిలర్ మల్లికార్జున సంచలన వాఖ్యలు చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం కౌన్సిలర్ మల్లికార్జున విలేఖరులతో మాట్లాడుతూ మా తోటి కౌన్సిలర్ సభ్యులు ఫయాజ్ బాషా కమిషనర్‌తో విన్నవించుకున్నాడని, ఫయాజ్ బాషా ఏ మొహం పెట్టుకొని కమిషనర్ దగ్గర నీవు ఏమి చెప్పుకున్నావన్నారు. ఈరోజు లా అండ్ ఆర్డర్ నీకు గుర్తుకువచ్చిందా, గత ఐదు సంవత్సరాలు నీకు గుర్తుకు రాలేదాంటు ప్రశ్నించారు. ఐదు సెంట్లకు ప్లాన్ అప్రూవల్ తీసుకొని, పదకొండు సెంట్లలో నిర్మాణం ఎలా చేపట్టావన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ ప్రక్కన కోర్టు పర్మిషన్ ను బేఖాతరు చేస్తూ మీ వైకాపా ప్రభుత్వంలో ఎమ్ఎల్ఏ పెద్దారెడ్డి అక్రమంగా ట్రాఫిక్ పోలిసు స్టేషన్ నిర్మించారాని, ఎల్లనూర్ రోడ్డులో ఓపెన్ డ్రైనేజీలో అండర్ డ్రైనేజీ కలగూడదని తెలిపినా , హైకోర్టు స్టే వున్నప్పటికీ, పోలిసు బలగాలను దగ్గర పెట్టుకొని నిర్మించలేదాంటూ ప్రశ్నించారు. ఎస్బీఐ బజార్ బ్రాంచ్ ప్రక్కన పెద్ద కాలువపై రోడ్ వేసి కాలువపై రాకపోకలు చేస్తున్నారని ఆరోపించారు. తాడిపత్రిలో కబ్జాకారులైన ఆకుల చిన్న నాగిరెడ్డి, మాజీ ఎమ్ఎల్ఏ పెద్దారెడ్డి తోడల్లుడు అంబటి రాఘవేంద్ర రెడ్డి, సివిఆర్ టీ కళాశాల అధినేత భాస్కర్ రెడ్డి, ఫయాజ్‌బాష ప్రతి ఒక్కరూ పట్టణంలోని మునిసిపల్ స్థలాలను కబ్జా చేశారని, వారిని కబ్జాకోరులుగా అభివర్ణించారు. ఫయాజ్‌బాషా నీ ఇంటి వెనుకగోడ ఉంది కదా, అది ఎవరి స్థలంలో ఉందో చెప్పాలని, అది మునిసిపల్ స్థలం కాదా, అందుకే కూల్చివే స్తాం, లా ఆర్డర్ ప్రకారంగా నీ ఇంటినీ, నీ ప్రహరీ గోడను, నీవు ఆక్రమించుకున్న వాటిని ఇప్పటికి ఇప్పుడు, రాత్రికి రాత్రే కూల్చివేయమని, లీగల్ గా, లా ప్రకారంగా ఖచ్చితంగా నీ భవనం కూలగొడతామన్నారు. నీకు 15 రోజులు సమయం ఇస్తున్నామని, నీవు ఏ కోర్టుకు వెళ్తావో వెళ్ళు, స్టే తెచ్చుకో 15 రోజులు సమయం 16వ రోజు లీగల్‌గా కూల్చి వేస్తామన్నారు. మీకు ఇప్పుడు లా అండ్ ఆర్డర్ గుర్తుకొచ్చాయా, ఇన్ని రోజులు గుర్తుకు రాలేదా, ఐదు సంవత్సరాలు కబ్జాలు చేసి, ఇష్టమొచ్చినట్లు స్థలాలు ఆక్రమించుకోవడం చేశారన్నారు. ఎంతటి వారివైనా అక్రమంగా నిర్మించిన, నిర్మిస్తున్న భవనాలను కూల్చి వేస్తామన్నారు. మునిసిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండికొట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

లేపాక్షి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విరాళాలు సేకరణ

ప్రజాభూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో పాత్రికేయులు నిర్మించనున్న లేపాక్షి ప్రెస్క్లబ్ నిర్మాణానికి బుధవారం విరాళాలను సేకరించారు. కోడి పల్లి పంచాయతీలో ఎంపీటీసీ గంగాధర్, నాగరాజులు 10000 రూపాయలను ఆర్థిక సహకారం అందించారు. కోడిపల్లి మాజీ సర్పంచ్ జయ కృష్ణారెడ్డి పదివేల రూపాయలను ప్రెస్క్లబ్ నిర్మాణానికి అంద జేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మురళీకృష్ణ ,హరి తమ వంతు సహకారం అందజేస్తామని పేర్కొ న్నారు. అదేవిధంగా కోడి పల్లి సర్పంచ్ మంజునాథ్, సింగిల్ విండో అధ్యక్షులు అధ్యక్షుడు రమేష్ రెడ్డి, విభూతిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్ధన్, నాగి పల్లి శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతుగా ఆర్థిక సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో విలేకరులు గోవర్ధన్, సుబ్బరాయుడు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-నామ్ కు ఎగనామం !!!
-అందరూ ఒక్కటై నిలువు దోపిడి
-చెప్పిందే ధర.. వేసిందే తూకం
-బహిరంగ వేలంలో వ్యాపారం

ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో అధికారులు, వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు అందరూ ఒకటై యార్డుకు వచ్చే రైతులను నిలువు దోపిడి చేస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దోపిడిని అరికట్టాల్సిన అధికారులు సైతం వారితో కుమ్మక్కై పరోక్షంగా సహకరిస్తుండటంతో నిలువునా రైతు దగా పడుతున్నాడు. ఇది చాలదన్నట్లు ఈ-నామ్ విధానంలో వ్యాపారాలు జరగాల్సి ఉన్నా బహిరంగ వేలం ద్వారా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. అనంతరం ధర, సరుకును తక్కువగా చూపించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన కమిషన్ సైతం తక్కువ చెల్లిస్తున్నారు. ఈ విషయాలను స్థానిక అధికారులకు తెలిసినప్పటికీ తమకు ఏమి తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేయాలని, వ్యాపారాలను చట్టబద్ధత చేసేందుకు ప్రభుత్వం అనంతపురం, హిందూపురం, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డులలో ఈ-నామ్ విధానం అమలు చేసింది. అయితే ఈ-నామ్ అమలు జరిగితే వ్యాపారులు తమ ఆటలు సాగవని తెలిసి అందరూ కలిసి ఈ-నామ్ కు ఎగనామం పెట్టి మార్కెట్ లో మాయ చేస్తున్నారు. అధికారంలో ఎవరు ఉన్నా మాది రైతు ప్రభుత్వం, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అంటూ స్థానిక వార్డు మెంబర్ నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఊకదంపుడు ఉపన్యాసాలు ఊదరగొడుతున్నారు. అయితే అధికారులు మాత్రం దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు బాగుంటేనే మనకు బాగా ముడుపులు అందుతాయన్న విధంగా హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్నది అక్షర సత్యం. దీనికి నిదర్శనం ఈ- నామ్ అమలుకు అన్ని సౌకర్యాలు, సిబ్బంది ఉన్నప్పటికి మార్కెట్ అధికారులు అమలు చేయడం లేదు. దీనికి వ్యతిరేకంగా ఈ-నామ్ సిబ్బంది మాట్లాడితే వారి పైనే ఆగ్రహం వ్యక్తం చేసి సూపర్ వైజర్లు ఈ-నామ్ ను అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు ఈ-నామ్ విధానంలోనే లావాదేవీలు కొనసాగించాలని చెప్పిన సందర్భాలలో మాత్రం వ్యాపారులు చెప్పి ధరలను అమాంతంగా తగ్గించి ఈ-నామ్ లో ధరలను నమోదు చేస్తారు. ఇది చాలదన్నట్లు వ్యాపారులు,

కమిషన్ ఏజెంట్లు కలిసి రైతులను రెచ్చగొట్టి ఈ-నామ్ కు వ్యతిరేకంగా ఆందోళన చేయిస్తారు. ఈ-నామ్ విధానం ద్వారా వ్యాపార లావాదేవీలు జరిపితే తప్పని సరిగా పూర్తిస్థాయిలో ఆదాయ వ్యయాలను చూపించాల్సి ఉంటుంది. దీనితో పాటు అర కిలో కొనుగోలు చేసినప్పటికీ దానిని సైతం లెక్కచూపించాలి. చాలామంది వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా మిర్చిను కొనుగోలు చేస్తూ మాత్రమే ఈ-నామ్ నమోదు చేసి మిగిలిన వ్యాపారాన్ని ఇలాంటి పన్నులు లేకుండా దర్జాగా జీరోలో చూపిస్తున్నారన్న విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి. హిందూపురం వ్యవసాయ మార్కెట్ లో వ్యాపారస్థులు, కమీషన్ ఏజెంట్లు ఏకమై రైతులను నిలువునా దగా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు నిబంధనల మేరకు 20 కేజీల తూకానికి అదనంగా ఉత్పత్తులు తీసుకుంటున్నారు. దీంతో పాటు మార్కెట్ నిబంధనల మేరకు రూ.100లకు ఒక రకమైన కమిషన్ ఉంటే ఇక్కడ మాత్రం మరో రకంగా వసూలు చేస్తున్నారు. వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు రైతులకు అప్పు ఇచ్చింటే ఒక శాతం పెంచి కమిషన్ తీసుకుంటున్నారు. మొత్తానికి హిందూపురం వ్యవసాయ మార్కెట్ దళారులు రాసిందే ధర.. వేసిందే తూకం అన్న చందంగా వ్యాపారాలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఈ-నామ్ విధానంపై అధికారులు రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉంది. అయితే ఈ విధానం అమలులోకి వచ్చి ఆరు సంవత్సరాలు పూర్తి అవుతున్నా దీనిపై రైతులకు అధికారులు అవగాహన కల్పించ లేక పోయారు. దీంతో వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు ఏమి చెబితే దానికి రైతులు తలలు ఊపుతూ వారిని వారే మోసం చేసుకుంటున్నారు.

సిబ్బంది ఉన్నా ఈ-నామ్ అమలు లేదు....

ఈ-నామ్ పద్ధతిలో మార్కెట్ లో లావాదేవీలు నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది ఉన్న అమలు కావడం లేదన్నది అక్షర సత్యం. అధికారులే ఈ విధానం అమలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పూర్తి స్థాయిలో ఈ-నామ్ పద్ధతిలో లావాదేవీలు అమలు చేయడానికి స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రత్యేక కంప్యూటర్ తో పాటు సిబ్బంది సైతం ఉన్నారు. అయితే వారు ఆ విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నా కొంత మంది మార్కెట్ లో అధికారులకు వచ్చే మామూళ్లు అందవు. దీంతో ఈ -నామ్ విధానాన్ని అమలు కాకుండా చూస్తున్నారన్నది నగ్న సత్యం. వారు చెప్పించే మార్కెట్ లో వేదం, ఇక్కడ కమిషన్ ఏజెంట్లు, వ్యాపారులు కలిని శాసిస్తే దాన్ని అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాల్సిందే. వీరితో పాటు రైతులకు సైతం వారు గ్రామాలకు వెళ్ళి హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో అనాదిగా కొంత మంది మాత్రమే వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయి. అలాంటి వ్యాపారులు ముందుగానే రైతులకు కొంత డబ్బులు చెల్లించడంతో వారు పండించిన సరుకులు అడ్వాన్స్ తీసుకున్న వ్యాపారుల వద్దకు తమ ఉత్పత్తులను తీసుకెళ్లి విక్రయిస్తారు. దీన్ని ఆసరాగా చేసుకొన్న వ్యాపారులు రైతులు వారి మాట వింటారని ఈ-నామ్ విధానం వల్ల ధరలు తగ్గిపోతాయని, దీనికి వ్యతిరేకంగా ఆందోళన చేయాలని ప్రేరేపిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. దీనికి మార్కెటింగ్ శాకూలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు సైతం ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్నట్లు శాఖలోనే పనిచేస్తున్న కొంత మంది పేర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ -నామ్, బహిరంగ వేలం ఏ పద్ధతిన వ్యాపారాలు చేసిన మాకు అభ్యంతరం లేదని, అయితే పంటకు గిట్టుబాటు ధర ఇస్తే చాలు. పంట పండించడానికి పగలు, రాత్రి కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకొని మార్కెట్ కు తీసుకొస్తే వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు ఒక వారం తీసుకొన్న సరుకులు అమ్ముడు పోలేదని, ప్రస్తుతం ధరలు అమాంతంగా తగ్గిపోయాయని మభ్య పెట్టి ధరలను తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. బయట మిర్చి ధరలు చూస్తే భగ భగ మండుతున్నాయి. ఇక్కడ చూస్తే అమాంతంగా తగ్గినాయని, పంట కోసం వెచ్చించిన పెట్టుబడి సైతం మాకు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఉన్నతాధికారులు హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న లావాదేవీల పై ప్రత్యేక దృష్టి సారిస్తే తప్ప రైతుల పరిస్థితి మారే అవకాశాలు లేవన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677